నవతెలంగాణ
మహబూబ్‌నగర్
ఆదివారం సెప్టెంబర్ 10, 2023 www.navatelangana.com

జూపల్లి అరెస్ట్



మహమ్మదాబాద్ : మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు పలువురు కాంగ్రెస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి శనివారం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో జరుగుతున్న పనులను ఇంకా పూర్తి కాకపోయినా ఎన్నికల కోసం కేసీఆర్ చేస్తున్న హడావిడిని సాక్షాలతో నిరూపించడానికి ప్రాజెక్టు సందర్శించడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు,షాద్నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వీరంపల్లి శంకర్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి ముకుందం రమేష్, కృష్ణారెడ్డి లను మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో అక్రమ అరెస్టు చేసి మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ తీసుకొచ్చి తర్వాత మళ్ళీ మహబూబ్‌నగర్ కు తరలించారు.

సీఎం సహాయనిధి చెక్కులందజేత



నవతెలంగాణ-గండీడ్

ఉమ్మడి గండీడ్ మండలానికి సంబంధించిన 17 సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.సీఎం సహాయనిది పేదలకు వరమని,పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్ర మంలో జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్యగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్,స్థానిక సర్పంచ్ చంద్రకళ నరేష్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఎదురుగాలి

- రగిలిపోతున్న నిరుద్యోగులు
- నిర్వాసితులలో తీవ్ర వ్యతిరేకత
- మహిళలు ముస్లింలలోనూ ప్రతికూలం
- ప్రత్యామ్నాయ రాజకీయాల వైపు ప్రజల చూపు
- ప్రజల నాడిని కనిపెడితే ప్రతిపక్షాలకు గెలుపు సునాయాసం

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అధికార బీఆర్ఎస్ కు ఎదురుగాలి వీస్తోంది. అనేక రంగాలలో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తుంది. మహిళలు ,విద్యార్థులు యువత అధికార పార్టీ పట్ల రగిలిపోతున్నారు. వివిధ ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన వారు ధరణి వల్ల నష్టపోయిన వారు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా నిరుద్యోగులు , విద్యార్థులు ఆగ్రహంతో ఉన్నారు. ఇక మహిళలు వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ రాజకీయాల వైపు ఎదురుచూస్తున్నారు.



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్ ఎస్ రెండుసార్లు అధికారం చేపట్టింది.మూడోసారి హ్యాట్రిక్ సాధించాలని చూస్తోంది. అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ కు ఈసారి ఎదురుగాలి తప్పడం లేదు. ఐదు జిల్లాలకు సాగు తాగునీరు అందించే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నిర్మాణంలో భాగంగా వేలాది ఎకరాల సాగు భూములు కోలోయిన రైతులు ఉన్నారు. 30 గ్రామాలు ముంపు లక్ష మందికి పైగా నిర్వాసితులయ్యారు. నార్లాపూర్ రిజర్వాయర్ కింద ఏదుల వట్టెం కరువేనా ఉదండాపూర్ పరిధిలో వేలాదిమంది రైతులు

ప్రభుత్వ అప్పన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా ప్రాజెక్టులో భూములు పోయిన వారికి ఇంటికో ఉద్యోగం ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. హామీలలో ఏ ఒక్కటి నెరవేరలేదు. వీరంతా ఆగ్రహంగా ఉన్నారు. రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు ఇస్తారని ఆశపడ్డారు. ఉన్నత చదువులు చదివి నోటిఫికేషన్ల కోసం ఎదురుచూశారు. 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాల భర్తీ చేయలేదు. 62 ప్రభుత్వ శాఖల పరిధిలో లక్ష ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంది. పరిశ్రమలు ఏర్పాటు చేసి మరో లక్ష మందికి ఉపాధి కల్పించే అవకాశాలున్నాయి. ఉమ్మడి జిల్లాను పారిశ్రామిక కారిడారుగా ఏర్పాటు చేసి ఉపాధి కేంద్రంగా విలసిల్లే విధంగా చేస్తామని ఇచ్చిన హామీ నీటి మూటగానే మిగిలింది. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ప్రభుత్వ శాఖలో పని చేస్తున్న మహిళలు అనేకమంది ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఆశాలు అంగన్వాడీలు మధ్యాహ్న భోజన కార్మికులు ఐకెపి వంటి సంస్థల్లో పనిచేస్తున్న వారు మునిసిపల్ గ్రామపంచాయతీ కార్మికులలో అనేకమంది మహిళలు ఉన్నారు. వీరంతా ఎస్సీ ఎస్టీ బీసీలకు చెందిన వారే. కనీస వేతనం 26 వేలు చెల్లించాలని వీరు గత కొంతకాలంగా ఆందోళన నిర్వహిస్తున్నారు. వేతనాల పెంపుపై ప్రభుత్వం స్పందించకపోవడం పట్ల వీరంతా ఆగ్రహంతో ఉన్నారు. దళిత బంధు బీసీ బందు మైనార్టీ గిరిజన బంధు వంటివి ప్రకటనలకే పరిమితమయ్యాయి. ఒక ఊరిలో వందలాదిమంది ఆశావాహులు ఉండగా ఒకటి రెండు ఇచ్చి చేతులు దులుపు కుంటున్నారు.

ధరణి వల్ల బేజారు

భూ వ్యవహారాలలో నూతనంగా ధరణి ప్రవేశపెట్టారు. దీనివల్ల రైతులు ప్లాట్ల కోసం భూమిని కొనుగోలు చేసిన వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ప్లాట్లు కోసం ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న వారికి ధరణి వల్ల క్రమబద్ధీకరణ కావడం లేదు. స్మశాన వాటికలు రైతు వేదికలు డంపింగ్ యార్డుల పేరుతో పేదల దగ్గర ఉన్న భూములను గుంజుకుంటున్నారు. సాగు భూముల విషయంలో మరీ దారుణంగా వ్యవహరిస్తున్నారు. 20 ఎకరాల భూమి గతంలో పట్టా ఉంటే ధరణి వచ్చిన తర్వాత రెండు గుంటలే పట్టా చూయిస్తున్నారు. మిగతావి పట్టా చేయడానికి ధరణిలో ఎటువంటి ఆప్షన్లు లేవు. పేరు మారాలన్నా ఆదనపు భూమిని రికార్డు చేయాలన్న ఆప్షన్లు లేక రైతులు అధికారులు తలలు అధికారులు పట్టుకుంటున్నారు.

ప్రత్యామ్నయం కొసం ప్రజలు చూపు

వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారు ప్రభుత్వ విధానాల పట్ల ఆగ్రహంతో ఉన్నారు. అందుకే ఈసారి అధికార పార్టీకి వ్యతిరేకంగా ప్రజలు ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీల వైపు ఎదురుచూస్తున్నారు. రాజకీయాలు గ్రూపు తగాదాలు ప్రతిపక్షాలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇటువంటి గ్రూపులు లేకుండా సమన్వయంతో ఎన్నికల్లోకి వెళితే విజయం సులభం అవుతుంది. ఒక్కో నియోజక వర్గంలో ఇద్దరు ముగ్గురు పోటీ పడుతున్నారు. ప్రజాభిష్టం కలిగిన వ్యక్తులను పోటీలో ఉంచి సమన్వయంతో పని చేస్తే అధికార పార్టీకి కళ్లెం వేసే అవకాశాలున్నాయి.

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులందజేత .



జడ్చర్ల : సిఎన్ఆర్ ఫౌండేషన్ సహకారంతో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను ప్రధానం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అందజేశారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, ప్రభుత్వం నుండి సహాయ సహకారాలకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల లోని చంద్ర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సిఎన్ఆర్ ఫౌండేషన్ సహకారంతో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రవేటు పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేటు టీచర్లకు హెల్త్ కార్డులు అందజేసే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. గత తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధిని, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను గమనించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక పవర్ హాలిడేస్ లేవని, నిరంతరంగా విద్యుత్ సరఫరా కొనసాగుతుందని, సాగునీరు, తాగునీటికి ఎక్కడ ఇబ్బందులు లేవన్నారు. ఉద్యమ నాయకుడే కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా రావడంతో తెలంగాణ వచ్చాక ప్రజల జీవన ఆర్థిక స్థితిగతులలో చాలా మార్పు వచ్చిందన్నారు. గతంలో విద్యార్థులు ప్రాజెక్టులు, నీళ్ల చూడాలంటే శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు వెళ్లాల్సి వచ్చేదని ఇప్పుడు మన దగ్గరే అతి భారీ ప్రాజెక్టులో నిర్మితమవుతుందని అన్నారు. ఈ నెల 16న సీఎం కేసీఆర్ పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని మొదటి పంపు నార్లాపూర్ వద్ద మోటార్ ప్రారంభించేందుకు రానున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్ టీచర్లు, ఎం ఈ ఓ మంజుల దేవి ,మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్, జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లు, మూడ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోల్ల నాగిరెడ్డి, పరమటయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

' రాజీమార్గంలో 80 కేసులు పరిష్కారం '



మహబూబ్ నగర్ : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రుణాలు పొందిన సన్నకారు 80 మంది లోక్ అదాలత్ రాజీమార్గం ద్వారా పరిష్కరించినట్లు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ హరిప్రసాద్ తెలిపారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా జిల్లా సీనియర్ సివిల్ న్యాయమూర్తి సంధ్యారాణి అదనపు సివిల్ న్యాయమూర్తి ఆశాలత సమక్షంలో 80శాతం రాయితీతో ఈ రాజీమార్గం కుదిరినట్లు వారు తెలిపారు. వివిధ రుణ కేసులలో 43 లక్షలు ఈ రాజీ మార్గ పరిష్కారంలో బ్యాంకుకు రాబడి వచ్చినట్లు వారు తెలిపారు. రుణదారులందరూ బ్యాంకు యజ మాన్యానికి కృతజ్ఞతలు చెప్పారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు హరీష్, సురేష్ కుమార్, రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'బెదిరింపులకు వచ్చిన 11 నుంచి సమ్మె'



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ప్రభుత్వం నుండి ఎన్ని బెదిరింపులు వచ్చిన అంగన్వాడి టీచర్ల సమ్మె ఈనెల 11 నుంచి యథాతథంగా ప్రారంభమవుతుందని సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె. గోపాల్ అన్నారు. శనివారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సీఐటీయూ విస్తృత సమావేశం జరిగింది ముఖ్య అతిథులుగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి హాజరై మాట్లాడుతూ అంగన్వాడి సిబ్బంది సమ్మె చేయబోతున్నామని గత 20 రోజుల ముందుగానే ఐసిడిఎస్ రాష్ట్ర కమిషనర్ కు, సంబంధిత మంత్రి సత్యవతి రాథోడ్ కు రాతపూర్వకంగా సెప్టెంబర్ 11 నుంచి సమ్మె చేయనున్నామని జేఏసీగా సమ్మె నోటీసు ఇచ్చామని తెలిపారు. డిమాండ్ల పైన చర్చించకుండా ఏకపక్షగా ఐసిడిఎస్ అధికారులను ఉపయోగించుకొని సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి, సమ్మె చేయరాదని ప్రతి అంగన్వాడీ వర్కర్ టీచర్ హెల్పర్ సంతకాలు చేయాలని సిడిపిఓలు ఒత్తిడి తీసుకురావడం. బెదిరింపులకు పాల్పడం ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎన్ని బెదిరింపులకు పాల్పడిన ఎన్ని ఆటంకాలు ఎదురైనా 11వ తేదీ నుంచి సమ్మె ప్రారంభమైతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సమ్మెకు ప్రజలు ప్రజాతంత్ర వాదులు ప్రతిపక్షాలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని వారు తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సరోజా, పుష్పలత ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

అంగన్వాడిటీచర్లకు కనీస వేతనం రూ. 26 వేలివ్వాలి



నవతెలంగాణ- జడ్చర్ల

అంగన్వాడిటీచర్స్‌కు కనీస వేతనం రూ. 26 వేల ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య అన్నారు. అంగన్వాడిటీచర్స్ అండ్ హెల్పర్స్ సీఐటీయూ, ఎఐటీయూసీ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు సెప్టెంబర్ 11 నుండి నిరవదిక సమ్మెలోకి వెళ్తున్నట్లుగా జడ్చర్ల ఐసిడిఎస్ ఆఫీసు దగ్గర సమ్మె పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం అంగన్వాడీ టీచర్లను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70వేల మంది అంగన్వాడి ఉద్యోగులు 48 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందినవారు ఐసిడిఎస్ లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారు. అయినా వీరికి కనీస వేతనం పెన్షన్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత చట్టబద్ధ సౌకర్యాలు ఏవి రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం లేదన్నారు. అందువల్ల అంగన్వాడి ఉద్యోగులు చాలా నష్టపోయారన్నారు. సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో భాగి కృష్ణయ్య సీఐటీయూ సీనియర్ నాయకులు, కార్యదర్శి సరోజ, రాజ్యలక్ష్మి, మంజుల ,రేణుక, సుశీల, సావిత్రి ,మెహబూబా బేగం, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేయడం దారుణం



హన్వాడ : చంద్రబాబునాయుడుని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. మండల కేంద్రంలో జిల్లా కేంద్రంలో అరెస్టుకు నిరసనగా వైయస్ జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దానం చేస్తూ నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ స్కాం పేరుతో అరెస్టు చేశా రన్నారు. అరెస్టులతో తెలుగుదేశం పార్టీ విజయాన్ని అడ్డుకోలేరని రానున్న రోజుల్లో వైసీపీ నాయకులకు ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు అక్రమ అరెస్టును ఖండించాలని సూచించారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు గట్టు రాముడు, ,పలువురు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత

బాలానగర్ : రాజాపూర్ మండలంలోని చోక్యంపేట్ గ్రామానికి చెందిన అవులమంద కృష్ణయ్య(35) అనారోగ్యంతో శనివారం మరణించారు.ఈ విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి తెలిపారు. మృతికి సంతాపం తెలిపి, ఆర్థిక సాయన్ని ప్రకటించారు. అంత్యక్రియల ఖర్చుల కోసం బాధిత కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ఆర్థిక సహాయన్ని యువసేన నాయకుల ద్వారా అందించారు.కార్యక్రమంలో గ్రామ కో-ఆప్షన్ అజీమెమోద్దీన్, మంచాల శాంతయ్య, మంచాల మల్లేష్, రామకృష్ణ, చాకలి మల్లేష్, చాకలి క్రిష్ణయ్య, నరసింహులు,బురన్,చంద్రమౌళి టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ముందస్తు కాంగ్రెస్ నాయకులు అరెస్టు

బాలానగర్ : పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పరిశీలనకు పిలుపు నివ్వడంతో రాజాపూర్ బాలానగర్ మండల పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. భాగంగా రాజాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి. రమేష్ జడ్చర్ల కాంసెస్సీ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ ఏ.వెంకటేష్ రాజాపూర్ సెవెంత్ , నెంబర్ నర్సింలు , లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులని ముందస్తు అరెస్టు చేశారు.

జడ్చర్ల అసెంబ్లీ బీజేపీ టిక్కెట్‌ను స్థానికులకు ఇవ్వాలి

నవ తెలంగాణ- మిడ్జిల్

జడ్చర్ల అసెంబ్లీ టికెట్టు స్థానికులకు ఇవ్వాలని అందులో భాగంగానే జడ్చర్ల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇవ్వాలని మిడ్జిల్ మండల కేంద్రానికి చెందిన కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి శనివారం హైదరాబాదులో దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. జడ్చర్ల నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థులు వేరే జిల్లాలు వేరే మండలాల చెందిన అభ్యర్థులే ఎన్నికల అప్పుడు వచ్చి నిలబడడంతో ఓడిపోవడంతో ఈసారి స్థానికులకే అవకాశం ఇస్తే గెలిచి వస్తామని స్థానిక నాయకులు చేస్తున్నారు. ఆయన వెంబడి మిడ్జిల్ వైస్ ఎంపీపీ భర్త రవి గౌడు,శ్రీనివాస్ రెడ్డి కృష్ణయ్య రైతు సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

కులవృత్తులకు కేసీఆర్ అండ

- జిల్లా కేంద్రంలో ఆత్మగౌరా భవనం నిర్మిస్తాం
- మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఉమ్మడి రాష్ట్రంలో గుర్తింపు లేని కుల వృత్తులకు కేసీఆర్ ప్రభుత్వం అండగా నిలబడిందని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ, గ్రీన్ బెల్ట్ వద్ద ఏకలవ్య విగ్రహావిష్కరణ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ పనిముట్లు తయారు చేయడంలో ఎరుకలి వారి పాత్ర ఎంతో గొప్పది అన్నారు. ఎస్టీల కోసం అనేక గురుకులాలు, వసతి గృహాలు ఏర్పాటు చేసి విద్య బోధిస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఆత్మ గౌరవ భవనం కోసం ఎకరా భూమి రూ.30 లక్షల నిధులు ఇస్తామని తెలిపారు. ట్యాంక్ బండ్ మీద ఏకలవ్యుడి విగ్రహం, హైదరాబాద్ నగరంలో ఆత్మ గౌరవ భవనం నిర్మాణానికి ఎకరా భూమి, రూ.3.5 కోట్ల నిధులను ఇచ్చామన్నారు. ప్రపంచ చరిత్రలో అనేక పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాలకు నిలయం తెలంగాణ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కట్టా రవికిషన్ రెడ్డి, కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కుతాడి రాములు, రాష్ట్ర ఎరుకల సంఘం గౌరవ అధ్యక్షుడు బాలయ్య, రాష్ట్ర అధ్యక్షుడు పొన్నకల్ కృష్ణయ్య, జిల్లా అధ్యక్షుడు తిరుమలరాజు, నాయకులు లక్ష్మణ్, రామకృష్ణ, మాల్యాద్రి, పాల్గొన్నారు.

దేవమ్మ కు ఇల్లు మంజూరు

- కృతజ్ఞతలు తెలిపిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ స్పందన



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని గుండె డు మాజీ సర్పంచ్ దేవమ్మ గత ఐదు సంవత్సరాలుగా గుండేడు గ్రామానికి ప్రాతినిధ్యం వహించిన సొంత కూడు లేని సర్పంచ్ దేవమ్మ అందరికీ సహాయ సహకారాలు అందించింది కానీ తాను సొంత కూడు నిలుపుకోకపోతే పూరిగురుశలోనివాసం ఉంటున్న దేవమ్మ దీనగాథం నవ తెలంగాణ కంట్లో పడింది. తాను సర్పంచ్ ఉన్నప్పుడు గుండేడు గ్రామానికిమాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాలానగర్ వచ్చినప్పుడు గుండేడుకు రావాలని మా గ్రామాన్ని కూడా చూడాలని పట్టు పట్టడంతో తాను గ్రామాన్ని సందర్శించారు. ఇటీవల నవ తెలంగాణ పత్రికలో గూడు లేని మాజీ సర్పంచ్ ప్రచురించడంతో జీడిగుట్ట తండాకు చెందిన సర్పంచ్ గ్రామ కార్యదర్శి పరిశీలించి విచారణ జరిపితండాను పరిశీలించి గృహలక్ష్మి కింద ఇల్లు మంజూరు చేసినట్లు మాజీ సర్పంచ్ దేవమ్మ తెలిపారు

బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ సజావుగా జరపాలి: టీఎస్‌యూటీఎఫ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఉపాధ్యాయులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ సజావుగా జరపాలని ఎలాంటి తప్పులు జరగకుండా అధికారులు చూడాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం యూటీఎఫ్ కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. వెంకటేష్, కె. రవికుమార్ లు మాట్లాడుతూ ఐదేళ్లుగా బదిలీలు లేక, ఎనిమిదేళ్లుగా పదోన్నతులు లేక విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన నేపద్యంలో అన్ని రకాల కోర్టు కేసుల అడ్డంకులు తొలగిపోవడం మంచి పరిణామమని ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, సీనియారిటీ లిస్టులు, ఎన్ టైటిల్ మెంట్ లిస్ట్ లను తయారీ లో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలని, అదే విధంగా స్పౌజ్ పాయింట్స్ వినియోగించుకోవడంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు చూడాలని, ఒక వేళ తప్పని తేలినచో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పొరపాట్ల పట్ల ఎప్పటికప్పుడు యూటీఎఫ్ మండల కమిటీలు అప్రమత్తంగా ఉంటాయన్నారు. తప్పని తేలితే వారిపై మరియు వారికి సహకరించివారిపై చర్యలు తీసుకునే వరకు ఆందోళన చేపట్టడానికి వెనుకాడమని హెచ్చరించారు. అదేవిధంగా అన్ని లిస్ట్ లను, సమాచారన్ని ఎప్పటికప్పుడు వెబ్ సైట్ లో ఉంచాలని,అధికారిక హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కోశాధికారి ఎన్ కిష్టయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి. ఉమాదేవి, ఆర్. నర్సిములు, జిల్లా కోశాధికారి వి. భాస్కర్,రాష్ట్ర కమిటీ సభ్యులు వేణుగోపాల్, శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు మణ్యం, రాములు, కిష్ట్యా నాయక్,వెంకటయ్య, జిల్లా అడిట్ కమిటీ కన్వీనర్ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

11న గిరిజన సదస్సు



మిడ్జిల్ : 11న జడ్చర్ల నియోజకవర్గ స్థాయి గిరిజన సదస్సును జయప్రదం చేయడానికి మండలంలోని అన్ని తాండాల నుంచి గిరిజన యువకులు భారీగా తరలిరావాలని బీఆర్ఎస్ పార్టీ ఎస్టి సెల్ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ పవర్ పిలుపు నిచ్చారు. శనివారం మండలంలోని మార్ల బాయ్ తండా పెద్ద గుండ్ల తండాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు యాదవ్ తో కలిసి ప్రచారం నిర్వహించారు . గిరిజనులకు అవగా హన సదస్సు జడ్చర్ల ఎమ్మెల్యే చర్లకోలా లక్ష్మారెడ్డి,రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ వాల్య నాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గిరిజన మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ హాజరవుతున్నట్లు జడ్చర్ల నియోజకవర్గం మరియు మిడ్జిల్ మండల గిరిజన నాయకులు అధిక సంఖ్యలో గిరిజన యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో గిరిజన తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి తండాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్నికలప్పుడు ప్రతిపక్ష నాయకులు వచ్చి డబ్బులు మద్యానికి లొంగకుండా గిరిజనులు అభివృద్ధి చేస్తున్న పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో , పెదగుండ్ల తండా సర్పంచ్ మంజుల భాస్కర్, మండల ఉపసర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, ఉపసర్పంచ్ తిరుపతి రాథోడ్, బొట్టు లక్ష్మణ్,బి ఆర్ ఎస్ మిడ్జిల్ మండల నాయకులు శ్రీను నాయక్, సీతారాం నాయక్, చందు నాయక్,వార్డ్ మెంబర్ వాష్యానాయక్, కేడి, సురేష్ అరుణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రావణ మాసం ప్రత్యేక పూజలు



నవతెలంగాణ- హన్వాడ

మండలంలో ఇబ్రహీంబాద్ గ్రామంలో ఉన్న గంగార్లపాడు ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రావణమాసం శనివారం చివరి రోజు కావడంతో భక్తులు పోటెత్తారు గంగార్లపాడు ఆంజనేయస్వామి కొంగు బంగారమై కోరుకున్న కోరికలను తీర్చే ఆంజనేయ స్వామిని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో మొక్కలు తెలుసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పూజారులు కిట్టయ్య రవి స్వామి ఆంజనేయులు తోపాటు ఎంపిటిసి లక్ష్మమ్మ అంజలి రెడ్డి భజన మండలి భక్తులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి అండగా నిలవాలి

మదనాపురం :బహుజనులను బిఆర్ఎస్ ప్రభుత్వము కావాలనే పట్టించుకోవడం లేదని దేవరకద్ర నియోజకవర్గ బిఎస్పీ పార్టీ ఇంచార్జీ బసిరెడ్డి సంతోష్ రెడ్డి అన్నారు.మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని సుధారాణి కుటుంబాన్ని శనివారం సందర్శించి సత్కరించారు. ఆయన మాట్లాడారు.కేజీ నుంచి పీజీ వరకు ఉచిత చదువులన్న కేసీఆర్ ప్రభుత్వంలో అగ్రవర్ణాల వారిదే ఆధిపత్యం కొనసాగుతుందన్నారు. చిన్నప్పటి నుండి ఎంతో శ్రమ పడి చదువులు చదువుకున్న సుధారాణి తల్లి ప్రోత్సాహంతోనే గురుకులాల్లో చదివిందన్నారు.ఎం ఫార్మసీలో సీటు సంపాదిం చుకుని ఆర్థికంగా లేకపోవడంతో ఫీజు కట్టలేని దుస్థితి అమెకు ఏర్పడ్డదన్నారు. కార్యక్రమం లో బీఎస్పీ మండల అధ్యక్షులు బురాన్,జిల్లా ఉపాధ్యక్షులు మాసన్న, మహిళా కన్వీనర్ ఫాతిమా, అసెంబ్లీఉపాధ్యక్షులుకురుమన్న, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు జాగ్రత్తలు తీసుకోవాలి

• డిఎంహెచ్ఓ డాక్టర్ రవిశంకర్



నవతెలంగాణ - మదనాపురం

గర్భిణి స్త్రీలు జాగ్రత్తలు తీసుకోవాలని వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవిశంకర్ తెలిపారు.పిఎం సురక్షిత మాతృత్వ అభియాన్ లో భాగంగా శనివారం మదనాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి గర్భిణీ స్త్రీలకు తగు సూచనలు కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రతి నెల తొమ్మిదవ తేదీన ప్రోగ్రాం ఏర్పాటు చేసి ప్రత్యేకంగా గర్భిణీలకు పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా వలస పోయిన వారికి,హై రిస్క్ గర్భిణీలపై ప్రత్యేక చొరవ తీసుకొని మందులను పంపిణీ చేస్తామన్నారు.అనంతరం ఆసుపత్రిలో సాధారణ కాన్పు అయిన మహిళకు కేసీఆర్ కిట్టును అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ భవాని రెడ్డి,హెల్త్ సూపర్వైజర్ ప్రమీల, సిబ్బంది నర్మద,శిల్ప,సరిత తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తిని ఎంపీపీ పరామర్శ



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని తిర్మలాయపల్లె గ్రామానికి చెందిన హమాలీ మేస్త్రి గిరెన్న ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడటంతో రెండు మోకాళ్ళ ఎముకలు విరిగిపోయాయి. విషయం తెలుసుకున్న ఎంపిపి జన్ను పద్మావతమ్మ వెంకట్ నారాయణ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గిరెన్నను శనివారం నాడు మండల నాయకులతో కలిసి పరామర్శించారు.ఈ సంధర్భంగా చికిత్స వివరాలని అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం కోసం ఆర్థికంగా పది వేల రూపాయలను మండల నాయకులతో కలిసి గిరెన్నకి అందజేశారు.వీరి వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ, జిల్లా రైతు బందు సభ్యులు కారెడ్డి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు నాగన్న యాదవ్,శంకర్ యాదవ్ తదతరులు ఉన్నారు.

వ్యవసాయ కూలీ రేట్లు సవరించాలి

• వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు



నవ తెలంగాణ -ఆత్మకూరు

వ్యవసాయ కార్మికులకు కూలి రేట్లు సవరించాలని అమరచింత తహసిల్దార్‌కు వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు జిల్లా ఉపాధ్యక్షులు అజయ్. లు మాట్లాడుతూ.1948 చట్టం ప్రకారం వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలను తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి సవరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. రాష్ట్ర జనాభాలో వ్యవసాయ కూలీలు 32 శాతం ఉన్నారని ప్రస్తుతం నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగిపోతున్న తరుణంలో వ్యవసాయ కూలీలకు మాత్రం కూలీలు పెంచకుండా లేబర్. రెవెన్యూ డిపార్ట్మెంట్లు సంయుక్తంగా వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు పెంచే విధంగా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అట్టి జీవోను సవరించి వేతనాలు ప్రతి సంవత్సరం పెంచే విధంగా జీవోను తీసుకురావాలని లేనిచో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మహేందర్..బెక్కం విష్ణు రమేష్.లక్ష్మణ్. దిలీప్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు

నిద్ర వస్తలోనున్న కాంగ్రెస్ పార్టీకి" ఆయువు "వాడల పర్వతాలు



నవ తెలంగాణ -రేవల్లి

అసెంబ్లీ ఎన్నికలు దగ్గరికి వస్తున్న ఈ తరుణంలో, పార్టీ బలాబలాలను పరిశీలించడంలో మరియు పెంపొందించుకోవడంలో, అన్ని పార్టీలు, వారి వారి బలాబలాలకు అనుగుణంగా ఎత్తులకు పై ఎత్తులను వేస్తూ ముందుకు సాగుతూ ఉన్నాయి. అదే విధంగా రేవల్లి మండలంలోని వాడల పర్వతాలు గత ఐదు సంవత్సరాల నుండి నిద్రావస్థలో ఉన్న కాంగ్రెస్ పార్టీని, నిద్ర నుంచి మేల్కొలిపి తనదైన శైలిలో ముందుకు సాగడంలో తన యొక్క పదునైన మాటలతో, అశేషమైనటువంటి తెలివి తేటలతో జనవాహిని లో తనకంటూ ఒక గుర్తింపు పొందుతూ ముందుకు సాగుతున్నారు. వందమందిని చంపితే వీరుడంటారు, అదే ఇద్దరిని కాపాడితే దేవుడు అంటారు, కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడి తనకంటూ ఒక స్థానాన్ని ఏర్పరచుకొని మండలంలోని కాంగ్రెస్ పార్టీకి వన్నెతెస్తున్నటువంటి వాడల పర్వతాలు గారిని జన నాయకుడని ఇక్కడి ప్రజలు కితాబునిస్తున్నారు. మొన్నటికి మొన్న, రేవెల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి కాంగ్రెస్ పార్టీ తరపున సీనియర్ నాయకులుగా ఉన్నటువంటి మాజీ ఎమ్మెల్యే వనపర్తి చిన్నారెడ్డి గారి సలహాలతో ముందుకు వెళుతూ కాంగ్రెస్ పార్టీ లో తన యొక్క ముద్రను చూయిస్తున్నారు. వచ్చే ఎన్నికలలో తను ప్రజలపై చూపిన ఆదరణకు గాను, ప్రజాదరణ ఏ విధంగా ఉంటుందో వేచి చూడాలి.

దయార్థ హృదయుడు తోడి మెగా రెడ్డి

నవతెంగాణ -రేవల్లి

రేవల్లి మండలం, తలుపునూరు గ్రామంలో, శనివారం బోడ చిన్న పెంటయ్య మరణించారు. ఇందుకు మన వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, తోడి మెగా రెడ్డి, 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమానికి తలుపునూరు కాంగ్రెస్ అధ్యక్షులు గౌడ్ల నరసింహ, తప్పెట యాదయ్య, తిరుపతయ్య, యువత అధ్యక్షులు గాజుల రవి, మరియు మెహబూబ్ హాజరు అయ్యారు.



అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి

• రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ వనపర్తి

రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి పనులను చూసి వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ను ఆశీర్వదించాలని రాష్ట్ర హెూం మంత్రి మహమ్మద్ అలీ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిలు అన్నారు. హైదరాబాద్లోని మంత్రుల నివాస సముదాయంలో పెద్ద మందడి మండలం వెల్టూరు గ్రామం నుండి వివిధ పార్టీలకు చెందిన 160 మంది చిట్టి (అశోక్) దండు, నరేష్ దండు, అడివన్న యువత ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర మంత్రులు మహబూబాబాద్ నిరంజన్ రెడ్డిలు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలోనే వనపర్తిని అగ్రస్థానంలో నిలిపామన్నారు. గత పదేళ్లలో వందేళ్ల సమస్యలకు పరిష్కారం చూపించామన్నారు. వనపర్తి నియోజక వర్గంలో సాగునీరు, తాగునీరు, రహదారులు, విద్య, వైద్య సదుపాయా లను మెరుగు పరిచామన్నారు. భవిష్యత్ లో దేశంలోనే వ్యవసాయిక జిల్లాలలో అగ్రస్థానంలో ఉంచాలనే లక్ష్యంతో



ముందుకుసాగుతున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. తెలంగాణ పథకాలు దేశంలోని మరే రాష్ట్రంలోనూ అమలుకావడం లేదని వారు చెప్పారు. అందుకే దేశంలోని ఇతర రాష్ట్రాల ప్రజలు తెలంగాణ పథకాలు తమ రాష్ట్రాలలో అమలు చేయాలని కోరుతున్నారని వారు పేర్కొన్నారు. మూడోసారి తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం, కేసీఆర్ ముఖ్య మంత్రి కావడం ఖాయమన్నారు. పనిచేసే ప్రభుత్వానికి అందరూ అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండలం బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



రాజీలతోనే కేసుల సత్వర పరిష్కారం

• జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత
• జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్

నవతెలంగాణ -వనపర్తి

రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ ఒక చక్కని మార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి యం.ఆర్. సునీత అన్నారు. సుప్రీం కోర్టు, రాష్ట్ర హైకోర్టు సూచనల మేరకు శనివారం వనపర్తి జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయమూర్తి యం. ఆర్. సునీత హాజరయ్యారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వి. రజనీ ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్ ను ఉద్దేశించి జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా ఇరు వర్గాల వారు రాజీమార్గంతో కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రశాంతంగా బ్రతకడానికి కేసులు ఎన్నో ఇబ్బందులు కలిగిస్తాయని, వాటిని రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక మంచి అవకాశమని న్యాయమూర్తి తెలిపారు. అనేక సంవత్సరాలుగా కోర్టుల చుట్టూ తిరగకుండా కక్షిదారులు రాజి పడి వస్తె కోర్టు ఇద్దరికీ న్యాయం చేస్తుందని తెలిపారు. పోలీస్ స్టేషనన్లు, కోర్టులు న్యాయానికి పెద్దపీట వేస్తున్నాయని



రాజీమార్గంతోనే అందరికీ న్యాయం జరుగుతుందని న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వి. రజనీ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె. మోహన్ కుమార్ యాదవ్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వై. జానకి, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి. రవి కుమార్, న్యాయవాదులు, పుష్పలత, శోభారాణి, జయలక్ష్మి, డి. కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

• జిల్లా గెజిటెడ్ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు మధుకర్

నవతెలంగాణ వనపర్తి

ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జిల్లా గజిటెడ్ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు మధుకర్ డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం తరపున చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారానికి 12 రోజులు చేరుకున్నాయి. ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లా గెజిటెడ్ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు మధుకర్, స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ కుమార్ లు మాట్లాడారు. న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వానికి తెలియజేసి వీళ్ళకి వెంటనే ఉద్యోగ భద్రత మినిమం టైమ్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. తమ ఉద్యోగ సంఘాల తరపున ప్రభుత్వానికి తెలియజేసేలా చెప్తామని అన్నారు. తమ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో మాట్లాడి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేలా చూస్తామని చెప్పి హామీ ఇచ్చారు. తదుపరి రాజారాం ఆటపాటలతో కార్యక్రమం కొనసాగింది. ఈ



కార్యక్రమంలో వనపర్తి జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

"రెడ్లు వెలమలేనా!బీసీలు సీఎం కావొద్దు?" పుస్తకావిష్కరణ

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రముఖ తెలంగాణ సాహిత్య విమర్శకులు పరిశోధకుడు డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ రచించినటువంటి "రెడ్లు వెలమలేనా! బీసీలు సీఎం కావొద్దా? అనే పుస్తకాన్ని ఆవిష్కరణ కార్యక్రమం బహుజన మేధావుల ఫోరం ఆధ్వర్యంలో కో-ఆపరేటివ్ ఆఫీస్ సొసైటీ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి వెన్న చర్ల సుబ్బయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పుస్తక రచయిత సంగిశెట్టి శ్రీనివాస్ గారు హాజరయ్యారు.పుస్తక ఆవిష్కరణ ప్రొఫెసర్ పెబ్బేటి మల్లికార్జున్ గారు చేశారు. పుస్తక సమీక్ష సి. భాస్కర్ చేశారు.ఈ సందర్భంగా సభా దీక్షిత వహించిన వెన్నెచెర్ల సుబ్బయ్య మాట్లాడుతూ బీసీలు రాజకీయ రంగంలో నిలదొక్కుకొని రాజ్యాధికారాన్ని చేతికించుకోవాలని తెలియజేశారు. పుస్తక సమీక్షకులు సి భాస్కర్ మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో బీసీలు అన్ని రంగాలలో అణిచివేయబడ్డారని తెలియజేశారు.

ఏడు శాతం ఉన్నటువంటి ఉన్నత కులాలకు ఏడు పార్టీలు ఉండగా 56శాతం బీసీలకు ఒక్క పార్టీలకు లేక పోవడం శోచనీయమన్నారు. బీసీలు రాజ్యాధికారాన్ని సాధించాలంటే గ్రామస్థాయి నుండి పార్లమెంటు స్థాయి వరకు ఎక్కడికక్కడ జేఏసీలను ఏర్పరచుకొని కుల సంఘాలను కలుపుకొని పోవడం వల్ల ఓట్ల సమీకరణ జరుగుతుందన్నారు.ఫలితంగా రాజ్యాధికారంలో భాగస్వాములు అవుతామని తెలిపారు.దేశంలో రాష్ట్రంలో శాసన నిర్మాణ,కార్యనిర్వాహణ న్యాయవ్యవస్థ,మరియు మీడియా రంగాలు ఆధిపత్య వర్గాల చేతుల్లో బంధీ కావడం వల్ల ఈ దేశంలో 56 శాతం ఉన్నటువంటి బీసీలు పూర్తి అణిచివేతలోకి వెళ్లడం జరిగింది. బీసీలు ఆర్థికంగా పరిపుష్టి కావడానికి కార్పొరేషన్లను బహుజన బ్యాంకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాధికారం సాధ్యమైతుంది పుస్తకా రచయిత డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ బీసీల ఐక్యత ద్వారానే రాజ్యాధికారం సాధ్యం అని అన్నారు. అన్ని సమస్యలు రాజ్యాధికారంతో మాత్రమే పరిష్కారం అవుతాయని తెలిపారు. బీసీ లందరూ తమ మిత్రులందరికీ సంఘటితమై తమ శక్తిని ప్రదర్శించాలి శక్తి మేరకు కొట్లాడి కొట్లాడి బీసీలను బీసీలను ఎమ్మెల్యేగా ఎమ్మెల్యేలుగా గెలిపించుకోవాలి ఒకవేళ అది సాధ్యం గాని సమయంలో యుక్తితో యుక్తితో ఆధిపత్యకుల రాజకీయ శత్రువులను ఓడించే యుక్తితో యుక్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రముఖ కవి గుడిపల్లి నిరంజన్ బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు అరవింద చారి కూరాకుల ఆంజనేయులు వెంకటేశ్వర రావు, మోహన్ రామకృష్ణ రాములు సుదర్శన్ జిహెచ్ఎంలు సంజీవయ్య గౌడ్ తిరుపతయ్య సురేందర్ ఎగిరేపల్లి కాశన్న షహజాదా బేగం, చంద్ర సిద్దార్థ కాజా రాజ రాజ వర్ధన్ రెడ్డి పాండు శుభోదయం తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు గుంతల మయం

• ఐదు కిలోమీటర్ల ప్రయాణానికి గంట వ్యవధి
• పట్టించుకొని పాలకులు



నవ తెలంగాణ -రేవల్లి

రేవల్లి మండల కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఏదుల మండల కేంద్రం ఉంది. మండల కేంద్రంగా ఏదుల ఈ మధ్యనే ఏర్పడినప్పటికిని, ఏదుల నుంచి రేవల్లికి రావాలన్నా, రేవల్లి నుంచి ఏదులకు పోవాలన్న ఉన్న మధ్య దూరం ఐదు కిలోమీటర్లు మాత్రమే.గత కొన్ని సంవత్సరాలుగా ఈ రెండు ఊర్లకు మధ్యన రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నప్పటికీ, అవి నత్త నడకే అని, పని కొనసాగే తీరుని చూస్తే తేట తెల్లం అవుతుంది. మరి విడ్డూరం, విచిత్రం, ఆశ్చర్యకరం అయినటువంటి విషయం ఏమిటంటే, ఏదుల నుంచి రేవల్లికి ఉన్న మార్గంలో ఒక కిలోమీటర్ వరకు, అదేవిధంగా రేవల్లి నుంచి ఏదుల ఉన్న మార్గంలో ఒక కిలోమీటర్ వరకు బీటీ రోడ్డు వేసిన, ఆ మధ్యలో ఉన్న మూడు కిలోమీటర్ల రోడ్డును మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదు ఎందుకో? ఈ విషయం ఎవరిని అడగాలో కూడా తెలియడం లేదని రెండు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు ఊర్ల మధ్యలో రోడ్డు వేయకుండా ఉన్నటువంటి పరిస్థితులలో ఈ రోడ్డు అంతా కూడా గతుకులమయం, గుంతల మయంగా తయారయింది. చిన్నగా వచ్చిన వర్షం కూడా వాన నీరు నిలిచి ప్రయాణానికి చాలా అడ్డంకిగా మారింది. ఈ విషయమై రెండు గ్రామాల ప్రజలను విచారించగా, కొందరు ఎలక్షన్స్ టైం కాబట్టి తప్పకుండా రోడ్డు వేస్తారని, ఇంకొందరు అక్కడే ఉన్న "కేఎస్ఆర్" అనే కంపెనీ వాళ్ళ బాధ్యతగా వాళ్లు మాత్రమే ఆ మూడు కిలోమీటర్ల రోడ్డును వేస్తారని వేచి చూస్తున్నారు.

ఇంకొక విషయం ఏమిటంటే, జనాల మధ్యలో ఉన్నటువంటి గుసగుసలు ఎలా ఉన్నాయంటే ఎవరైనా నిండు గర్భిణి ఒక వాహనంలో ఈ రోడ్డు గుండా వెళ్ళినట్లయితే హాస్పిటల్ పోకుండానే గర్భస్రావం అయ్యే విధంగా ఉంటుందన్నారు. ఐదు కిలోమీటర్ల ప్రయాణానికి మరీ గంట సమయం ఏంటిది అని రెండు గ్రామాల ప్రజలు రెండు మండలాల ప్రజలు వాపోతున్నారు. మరి దీనికి సంబంధించి సంబంధిత డిపార్ట్మెంట్ వాళ్లు ఏమంటారో, ఆ డిపార్ట్మెంట్ వాళ్ల నుండి ఏ విధమైనటువంటి స్పందన వస్తుందో కాలమే సమాధానం చెబుతుంది.



చంద్రబాబు నాయుడు అరెస్టు అప్రజాస్వామికం



నవతెలంగాణ- పెబ్బేరు

స్కిల్ డెవలప్మెంట్ స్కాం పేరుమీద మాజీ సీఎం చంద్రబాబు నాయుడు ను అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలుగుదేశం పార్టీ నాయకులు రామన్ గౌడ్ రాజశేఖర్ సితార వెంకటేష్ గోల్డ్ బలస్వామి మాధవరెడ్డి అన్నారు. మా నాయకులను అరెస్టు చేసి ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని అడ్డుకోలేరని ,ఓడిపోతామనే భయంతో జగన్ మోహన్ రెడ్డి చంద్రబాబుని నిలువరించడానికి చేసే ప్రయత్నమే ఈ అక్రమఅరెస్ట్ అని, సంబంధం లేని కేసులతో అరెస్టు చేయడం అత్యంత దారుణమని జగన్మోహన్ రెడ్డికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పే రోజు తొందరలోనే ఉందని ఈ సందర్భంగా తెలియపరుస్తూ వారి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని వారు అన్నారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా ప్రజలు ఇప్పటికే డిసైడ్ అయ్యారు, వచ్చే ఎన్నికల్లో తెలుగు దేశం విజయాన్ని ఎవరూ ఆపలేరు తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు



నవతెలంగాణ- పెబ్బేరు

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సందర్శనకు వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తుగా పెబ్బేరు పోలీసులు అరెస్టు చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు అసంపూర్తిగా పనులు అయినా ఎలక్షన్ దగ్గరకు వస్తున్న సందర్భంగా కేసీఆర్ ప్రారంభించడానికి విచ్చేస్తున్నారని అదేవిధంగా టీపీసీసీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సిడబ్ల్యుసి మీటింగ్ ప్రజలపై ఆ ప్రభావం పడకుండా కుట్ర చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారపాకల వెంకట్రరాములు, ఎస్సీ సెల్ నాయకులు సర్వీస్ మాజీ డైరెక్టర్ రాములు, టౌన్ ఉపాధ్యక్షులు రజక, నరసింహ పాల్గొన్నారు.

వడ్డెర్ల సమస్యల సాధన కోసం పోరాడుతాం

• ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ కుంచపు దేవరాజు



నవతెలంగాణ - మదనాపురం

వడ్డేర్ల సమస్యల సాధనకు పోరాడుతామని ఆ సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జి కుంచపు దేవరాజ్ అన్నారు.మదనాపురం మండల కేంద్రంలో నియోజకవర్గ అధ్యక్షులు వడ్డే కృష్ణ ఆధ్వర్యంలో శనివారం నాడు సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నో సంవత్సరాల నుండి వడ్డెరులు సమస్యలపై సతమతమవుతూ జీవనాన్ని సాగిస్తున్నారని వెల్లడించారు. అందుకు సమస్యలను సాధించుకునేందుకు వనపర్తి జిల్లా కేంద్రంలో ఈ నెల 11 వ తేదీన బైక్ ర్యాలీని చేపట్టి జిల్లా కలెక్టర్, మంత్రిని కలిసి వినతపత్రాలు అందజేస్తామన్నారు. ఆయా పార్టీల ప్రముఖులను కలుస్తామని సూచించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు శంతాల గోపాల్,వల్లపు శాంతయ్య,కుంచపు శేఖర్,కుంచపు బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

ఉప్పునుంతల :

మండల పరిధిలోని జప్తి సదగోడు గ్రామంలో శనివారం నిర్వహించిన శ్రీ పోచమ్మ తల్లి బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ మల్లారెడ్డి, కమిటీ పెద్దలు బి. జంగయ్య, బాలకాశన్న, అంజయ్య, గోపాల్ నర్సయ్య, బి.రాములు,శేఖర్, మల్లేష్, పాల్గొన్నారు.



ప్రయాస్ పేరిట ప్రత్యేక పోటీలు : డీఈఓ

కందనూలు : సామాజిక సమస్యల పరిష్కారానికి నూతన పరిశోధన ఆవిష్కరణలను ప్రోత్సహించే దిశగా scert ఆధ్వర్యంలో ప్రయాస్ పేరిట ప్రత్యేక పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవింద రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం అభిరుచి కలిగిన విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పోటీలకు అర్హుల ని తెలిపారు. ఎంపికైన ప్రాజెక్టుకు రూ.50వేల నగదు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. స్థానిక సమస్యలు గుర్తించి అధ్యయనం చేయడం, స్థానిక సమస్యల వెనుక ఉన్న శాస్త్రీయ కారణాలను పరిశోధించడం, సమస్యకు శాస్త్రీయ పరిష్కారాన్ని చూపెట్టడం, శాస్త్రీయంగా రూపొందించడానికి ఉద్దేశించిన ఏదైనా ఆలోచనలను విద్యార్థులు తమ పరిశోధనలను ప్రాజెక్టుగా రూపొందించి ఈనెల 20లోగా praasncert@gmail.com దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి (9989921105)ని సంప్రదించాలన్నారు.

డీలర్ కుటుంబానికి ఆర్థిక సాయం



తిమ్మాజీపేట : మండలంలోని ఏదిరెపల్లి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ దయామని వారం రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు నరసింహ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులని పరామర్శించి మండల రేషన్ డీలర్ల సంఘం నుండి రూ.10,500 ఆర్థిక సహాయాన్ని ఆయన కుమారుడుకి అందించారు. కార్యక్రమంలో డీలర్లు జంపాల్, తదితరులు ఉన్నారు.

భూసారా పరీక్ష కోసం మట్టి సేకరణ



తిమ్మాజీపేట : మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం పాలెం వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామానికి చెందిన సురేందర్ రెడ్డి రైతు పొలంలో భూసార పరీక్షల కోసం మట్టిని పలుచోట్ల సేకరించారు. సేకరించిన మట్టిని పాలెం అగ్రికల్చర్ కళాశాలలోని భూసార కేంద్రానికి పంపినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో రావేపు విద్యార్థులు మాన్విత, దీపిక, దీప్తి, దివ్య, దీపిక ఉన్నారు.

ప్రతి ఒక్కరికి పోషకాహారం అవసరం



కోడేరు : ప్రతి ఒక్కరికి పోషకాహారం ఎంతో అవసరమని తీగలపల్లి రెండవ అంగన్వాడి సెంటర్ టీచర్ కృష్ణమ్మ అన్నారు. శనివారం ప్రభుత్వం అందించే పోషకాహారాన్ని గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు వినియోగించు కోవాలన్నారు. ఈ సందర్భంగా తీగలపల్లి గ్రామంలో పోషణ మాసం నిర్వహించినట్లు ఆమె తెలిపారు.

బాలపీర్ పరామర్శించిన జూపల్లి



పెద్దకొత్తపల్లి : మండలం పరిధిలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన ఏత్తం బాలపిరు డెంగ్యూ వ్యాధితో బాధపడుతూ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. శనివారం మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూపల్లి కృష్ణారావు, మండల ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఎస్వీఎస్ ఆస్పత్రికి వెళ్లి బాధితుని పరామర్శించారు. కుటుంబ సభ్యుల కు మనోధైర్యం కల్పించారు. డాక్టర్‌ను కలిసి మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. వీరి వెంట దేవుని తిరుమలాపూర్ సర్పంచ్ బి.సత్యం, గంట్రావ్‌పల్లి సర్పంచ్ చిన్నయ్య, పెద్దకొత్తపల్లి మండల ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉన్నారు.

కొల్లాపూర్‌లో కాంగ్రెస్ విజయాన్ని ఎవరు ఆపలేరు



పెద్దకొత్తపల్లి : కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయాన్ని ఎవరు ఆపలేరని టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండల పరిధిలోని చెన్నపురావుపల్లి గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ఆయన గ్రామంలో గడప గడపకు తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీజేఆర్ మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కళ నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కొరకు రూ.5లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని, ఆడబిడ్డలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే వారికి రూ.5వేలు పెన్షన్ అందిస్తామని, 18ఏండ్లు పైబడిన విద్యార్థులకు ఎలక్ట్రికల్ స్కూటర్, మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, రాజీవ్ గాంధీ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ.5లక్షల వరకు ఉచిత వైద్యం, మొదటి ఏడాది 2లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు రూ.4వేల నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం వచ్చిన 100రోజుల్లోనే ఇచ్చిన హామీలను నెరవేర్చిందని, తెలంగాణ రాష్ట్రంలోను కాంగ్రెస్ గెలుస్తుందని, అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఇచ్చిన మాటను కాంగ్రెస్ నిలబెట్టుకుంటుందన్నారు. అనంతరం చేన్నపురావుపల్లి గ్రామంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గులాం రసూల్ ఆధ్వర్యంలో శనివారం టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. జగదీశ్వరరావు వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కొల్లాపూర్ బ్లాక్ అధ్యక్షులు రాము యాదవ్, నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంటే శివన్న, కొల్లాపూర్ నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు బాలపీరు, పెద్ద కొత్తపల్లి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు పిట్టాల శ్రీనివాసులు, పెద్దకొత్తపల్లి మండల కాంగ్రెస్ నాయకులు సాలె వెంకట్‌స్వామి, ఉషేన్, మురళీధర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు గోదా స్వామి, గ్రామ ప్రధాన కార్యదర్శి కుమ్మరి ఆంజనేయులు, ముష్టిపల్లి ఎంపీటీసీ ఖాజా, ఆదిరాల గ్రామ అధ్యక్షులు రామ స్వామి, కొల్లాపూర్ నాయకులు పుట్టపాగా చిన్న రాముడు, రామ్ చందర్, కురుమయ్య, దేదినేని పల్లి గ్రామ నాయకులు తిరుపతి, కృష్ణ, ముష్టిపల్లి గ్రామ వార్డు సభ్యులు పరుశరామ్, మాలమహానాడు మండల అధ్యక్షులు నర్సింహా, కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

వంగూరు : స్థానిక మ్మెల్యే గిరజనులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని గిరిజనులు పాట్లవత్ కిషన్ నాయక్, మూడవత్ శ్రీను నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వంగూరు మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన గిరిజనులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ గిరిజనులతో పాటు మరికొన్ని కులాలు కలిసి సేవాలాల్ గుడి నిర్మాణం కోసం శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యానికి చందా కోసం వెళ్ళగా వేరే పార్టీకి చెందిన వారు ఉంటే బీఆర్ఎస్ కండువా వేసుకోవాలని ఎమ్మెల్యే కోరగా, కాంగ్రెస్ నాయకులు కొందరు తిరస్కరించ డంతో సెల్ ఫోను తీసుకొని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేస్తూ అడ్డగోలుగా బండ బూతులు తిట్టి గిరిజనుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా అనుచ్చిత వ్యాఖ్యలు



చేయడం సరైంది కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమలగిరి గ్రామానికి చెందిన గిరిజనులకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పకుంటే అడుగడుగునా అడ్డుకొని వచ్చే ఎన్నికలలో ఓటు ద్వారా బుద్ధి చెప్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో మూడవత్ కుమార్ నాయక్ ఉన్నారు.

ఆరోగ్య కేంద్రంలో ఆయూష్ వైద్యాధికారే దిక్కు

- ఇద్దరు డాక్టర్లు విధులకు రాని వైనం
- అయోమయంలో రోగులు

నవతెలంగాణ -బల్మూరు

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి పీహెచ్‌సీ వైద్యాధికారి స్థానంలో రోగులను పరీక్షించడం శనివారం కనిపించింది. వైద్యాధికారులు ఇద్దరు ఉండగా ఆయుష్ వైద్యాధికారి అయినా మీరు రోగులకు ఓపీ చూస్తున్నారని ప్రశ్నించగా.. వైద్యాధికారులు రానప్పుడు నేనే ఓపీ చూస్తానని



ఆయుష్ వైద్యాధికారి విజయ కుమారి సమాధానం ఇచ్చారు. మాకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గదిలో ఉండాలి. కానీ రోగులు అక్కడికి ఎవరు రారని అందుకే ఇక్కడ ఉండి పరీక్షలు చేస్తానన్నారు. గతంలో ఉన్న ఆరోగ్య కేంద్రం భవనంలో మందులు అక్కడే ఉంటాయని, రోగులు వచ్చినప్పుడు మాత్రమే అక్కడికి వెళ్లి మందులు అవసరమైన వారికి తెచ్చి ఇస్తుంటామన్నారు. ఆయూష్ వైద్యానికి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది వైద్యానికి తేడా తెలియదు. అందుకే ఎవరైనా ఆయుష మందులు ఇమ్మని అడిగితే మాత్రమే ఇస్తానని ఆమె తెలిపారు. లేదంటే ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన మందులు మాత్రమే రాసిస్తానని ఆమె తెలిపారు. ఇలాంటి సమయంలో రోగులు అయోమయానికి గురవుతారు కదా అని ప్రశ్నించగా ఎవరికి ఏ మందులు ఇవ్వాలో మాకు తెలుసన్నారు. మాకు ఏర్పాటు చేసిన ప్రత్యేక గదిలో అక్కడికి ఎవరు రానందున మేము ఇక్కడే ఉండి వైద్య సేవలు అందిస్తామన్నారు. వైద్యాధికారి, నేను ఉన్నచో ఎవరో ఒకరము రోగులకు వైద్య పరీక్షలు చేస్తామన్నారు. ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులకు గాను శనివారం ఏ ఒక్కరు హాజరు కాకపోవడంతో తానే వైద్య పరీక్షలు చేస్తున్నానని ఆయుష వైద్యాధికారి తెలిపారు. ఆయుష్ వైద్యంకు సంబంధించి ప్రత్యేకమైన మందులు ఉన్నాయన్నారు. వచ్చిన రోగులకు ఆయుష్ వైద్యాధికారి ఎవరో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎవరు తెలియదు కదా అని అడిగినప్పుడు ఎవరో ఒకరము వైద్య పరీక్షలు చేస్తామని వివరించారు. ఆయుష వైద్యానికి సంబంధించి ఒక సూపర్వైజర్, ఒక అటెండర్ ఉండగా వారు ఎవరు విధులకు రారా అని ప్రశ్నించగా, వారు ఎప్పుడు వస్తారో రారో కూడా తెలియదని



ఆమె సమాధానమిచ్చారు. ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగులు ఆయుష్ వైద్యాధికారిని కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగానే భావిస్తూ ఆయుష్ మందులను కూడా ఆరోగ్య కేంద్రం మందులుగానే భావిస్తూ తీసుకుంటున్నామని రోగులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆరోగ్య కేంద్రానికి ఉన్న ఇద్దరు వైద్యాధికారులను సక్రమంగా విధులకు హాజరయ్యేలా చూడాలని, ఆయుష్ వైద్య విభాగానికి సంబంధించి ప్రత్యేక గదిని ఏర్పాటు చేసి ఆయుష్ వైద్యం పట్ల కూడా ప్రజలను అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో మెలిగితే నేరాలు తగ్గుతాయి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు
- లోక్ అదాలత్ ద్వారా 6,103 కేసుల పరిష్కారం

నవతెలంగాణ-కందనూలు

జిల్లా వ్యాప్తంగా నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ కోర్టుల్లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా 6103 కేసుల పరిష్కారమైనట్లు నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.రాజేష్ బాబు



తెలిపారు. జిల్లా న్యాయసేవ సంస్థ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ సామాజిక బాధ్యత ప్రతిఒక్కరు నిర్వర్తించినట్లయితే చాలావరకు నేరాలు తగ్గుతాయన్నారు. ఎందుకంటే ఎవరికి వారే బాధ్యతగా క్రమశిక్షణతో నడుచుకుంటు ఇతరులకు ఎలాంటి ఇబ్బందులకు గురిచెయ్యకుండా ఎదుటివారికి చిన్నచిన్న సమస్యలలో నెట్టకుండా సాయం చేస్తూ మెలిగితే చాలు ఉదాహరణకు అన్నదమ్ముల భూమి సమస్య ఉన్నప్పుడు సామరశ్యంగా మెలిగి పరిష్కరించుకోవాలన్నారు. కానీ దాన్ని సాగదీసి పంతాలకి పోయి సమస్యలు తెచ్చుకొని కోర్టుల చుట్టూ తిరిగి బంధాలను దూరం చేసుకుని సమయము వృధా చేసుకోవద్దన్నారు. ఈ జాతీయ లోకదాలత్ ద్వార రాజీ పడినట్లు అయితే ఒకరికొకరు గెలిసినట్లు కాదు దీనివల్ల ఇరుపక్షాలు గెలిచినట్లే. అందుకే ఈ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో చిన్నసమస్యతో ఇద్దరూ భార్యభర్తలు కేసులు పెట్టుకొని కోర్టు వరకు వచ్చినా సరే వారు తమ తప్పు తెలుసుకొని రాజీపడ్డారుని ఆయన తెలిపారు. మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ కేసులు యూనియన్ బ్యాంక్ ద్వారా రుణాలు తీసుకున్నా, రుణ బకాయి కేసులు కోర్టు, స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా ద్వారా వివిధ రుణాలు తీసుకుని చాలా రోజులుగా కట్టలేనివారు కోర్టు ద్వారా 6103 కేసులను పరిష్కరించుకున్నారని ఆయన తెలిపారు. డ్రంకన్ డ్రైవ్, మోటార్ చాలాన్ సంబంధించిన జరిమానా కేసులు, క్రిమినల్ కేసుల్లో



రాజీపడ్డారని, భూములమి సంబంధించినవి కేసులు పరిష్కరించబడిందన్నారు. బ్యాంకు రుణాలకు చెల్లించాల్సిన రూ.37,88,856 బ్యాంకుల రుణాలు చెల్లించారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రిన్సిపల్ జడ్జి సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ ఎ.ప్రవీణ్, మరో జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, జిల్లా లోకదాలత్ సభ్యులు బాబు పియర్స్, బి.రామచంద్ర, లక్ష్మయ్య, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో వాస్తవాలను దాచలేరు : కాంగ్రెస్



నవతెలంగాణ-కొల్లాపూర్

పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ మొదటి పంపు ప్రారంభించేందుకు సీఎం కేసీఆర్ ఈనెల 16న వస్తుండడంతో ఈ సందర్భంగా మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాజెక్టును సందర్శించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం కొల్లాపూర్ పట్టణంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ అనుచరులు, నాయకుల ఇళ్లకు వెళ్లి జూపల్లి క్యాంపు కార్యాలయం దగ్గర ఉన్న కార్యకర్తలను అరెస్టు చేసి కొల్లాపూర్ పీఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును సందర్శించడానికి జూపల్లి కృష్ణారావు పిలుపునిస్తే ఎందుకు





ఉలికి పడుతున్నారని ప్రశ్నించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అర్ధరాత్రి నుంచి తమ నాయకులను అరెస్టు చేసిన వారందరినీ కూడా వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పీటీసీ హనుమంతు నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ పసుపుల నరసింహ, కౌన్సిలర్ నయూమ్, నియోజకవర్గ యూత్ వింగ్ నాయకులు కేతూరి ధర్మతేజ, బోడబండ, సున్నపుతాండ గ్రామాల జూపల్లి అనుచరులు ఉన్నారు.

వంగూరు : కాంగ్రెస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం సరికాదని కాంగ్రెస్ యువజన సంఘం అధ్యక్షులు గువ్వా శివశంకర్, మైనార్టీ అధ్యక్షులు ఖయ్యూం అన్నారు. వంగూరు ఉపసర్పంచ్ జనార్దన్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, టౌన్ ఉపాధ్యక్షుడు, వార్డు మెంబెర్ రఫీ, సత్యనారాయణ, అజయ్, మండల సోషల్ మీడియా ఇంచార్జి నారమోని చంద్రశేఖర్‌లను అక్రమంగా అరెస్టు చేశారు.

బిజినేపల్లి : కొల్లాపూర్ నియోజకవర్గం, మండలం నార్లపూర్ గ్రామంలో పాలమూరు అంగడి ప్రాజెక్టు సందర్శనకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేసిన పోలీస్ సిబ్బంది బిజినపల్లి మండల పోలీస్ స్టేషన్‌లో అరెస్టుని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారి పర్వతాలు ఖండించారు. బిజినపల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండి.పాషా, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, గడ్డమీది కుర్మయ్య, బిజినపల్లి టౌన్ ప్రెసిడెంట్ ఎద్దుల శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేశారు.

పెద్దకొత్తపల్లి : అరెస్టులతో నిజాలను దాచలేరని, ప్రజా ఉద్యమాలను ఆపడం బీఆర్ఎస్ అసమర్థను తెలియజేస్తుందని పెద్దకొత్తపల్లి సర్పంచ్ ఆదేర్ల



వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దండు నరసింహులు అన్నారు. శనివారం పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ సందర్శించడానికి మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూపల్లి కృష్ణారావు పిలుపునివ్వడంతో సంఘీభావంగా వెళ్లేందుకు బయలుదేరిన కాంగ్రెస్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆదేర్ల వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, మల్లేష్‌లను పోలీసులు అక్రమంగా ముందస్తు అరెస్ట్ చేసి, స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

కోడేరు : పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ సందర్శనకు వెళ్తున్న జూపల్లి కృష్ణారావుకు సంఘీభావంగా వెళ్లేందుకు బయలుదేరిన కోడేర్ మండల కాంగ్రెస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి కోడేర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో కోడేరు మండల కో-ఆప్షన్ అబ్దుల్ కరీం, ఎమ్మార్పీఎస్ కోడేరు మండల అధ్యక్షులు మిద్దె కృష్ణయ్య, ఎత్తం ఎంపీటీసీ సాయిని శ్రీనివాస రావు, కాంగ్రెస్ యూత్ నాయకులు పుట్ట రాము, చామంతి రాజు, ఆది శరత్ బాబు, మిద్దె రామకృష్ణయ్య, బండారి విష్ణు ఉన్నారు.



తప్పుల తడకలుగా ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలు

కందనూలు : ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించిన వివిధ కేడర్ల సీనియారిటీ జాబితాలు తప్పుల తడకగా ఉన్నాయని, వాటిని తొలగించి సమగ్రమైన జాబితాను పొందుపరచాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, డాక్టర్ యం.శ్రీధర్‌శర్మ జిల్లా అధికారులను కోరారు. జనవరిలోనే పదోన్నతుల, బదిలీల షెడ్యూల్ విడుద లవగా ఫిబ్రవరి నెలలో ప్రతీ ఉపాధ్యాయుడి సర్వీసు పుస్తకాన్ని సమగ్రంగా పరిశీలించి సీనియారిటీ జాబితాలు వెల్లడించారన్నారు. కానీ శుక్రవారం నుంచి డీఈఓ వెబ్‌సైట్‌లో అనేక తప్పులతో గంట కొక జాబితాను పొందుపరుస్తూ తప్పుల సవరణకు ఈరోజు, రేపు అభ్యంతరాలు స్వీకరిస్తామనడంతో ఉపాధ్యాయులు తీవ్ర గందరగోళానికి, ఆందోళనకు లోనవుతున్నారని విమర్శించారు. 317 జీవో కేడర్ ఆర్గనైజేషన్, జిల్లాల కేటాయింపు నుంచి మొదలు కుంటే ఇప్పటి వరకూ ఇదే ఫంథా కొనసాగుతున్నద ని, ఇంతటి సాంకేతికత అందుబాటులో ఉన్నప్పటికీ ఇలా తప్పులు జరగడమేమిటని ఆక్షేపించారు. కనుక జిల్లా విద్యాశాఖ అధికారి జోక్యం చేసుకుని ఫిబ్రవరి నెలలో ప్రచురించిన జాబితాలను వెబ్‌సైట్‌లో పొందుపరిచి అందులో తిరిగి ఏమైనా అభ్యంతరాలుంటే సరిచేసేలా సిబ్బందిని ఆదేశించాలని డిమాండ్ చేశారు. సర్వశిక్ష ఉద్యోగుల దీక్షల వలన జాబితాలు తయారు చేయలేకపోతున్నామని ఇంచార్జ్ అధికారులు, సిబ్బంది పేర్కొనడం కొసమెరుపన్నారు. కనుక ఏ ఒక్క ఉపాధ్యాయుడు కూడా అధికారులు, సిబ్బంది చేసే పొరపాట్లకు నష్టపోకుండా ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రకటన విడుదల చేసిన వారిలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య, కె.శంకర్, జిల్లా ఉపాధ్యక్షురాలు యం.రమాదేవి, జిల్లా కోశాధికారి జె.బాల్ రాజు జిల్లా కార్యదర్శులు ఉన్నారు.

విద్యార్థులకు కాళోజీ చరిత్రను వివరించాలి

- ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు

కందనూలు : పద్మ విభూషణ్, ప్రజాకవి కాళోజీ నారాయణరావు చరిత్రను నేటితరం విద్యార్థులకు తెలియజేసే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు అన్నారు. శనివారం కాళోజీ జయంతి సందర్భంగా డీఈఓ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పద్మ విభూషణ్, ప్రజాకవి కాళోజీ తన కవిత్వాలు, రచనలతో ప్రజలను చైతన్యవంతులను చేసిన గొప్పకవి అన్నారు. ప్రజాకవి నారాయణరావు రచనలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. ఆయన రచనలు తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోశాయన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, సమగ్ర శిక్ష కో-ఆర్డినేటర్లు బరపటి వెంకటయ్య, షర్ఫుద్దీన్, బిజినపల్లి ఎంఈఓ భాస్కర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసచారి, వెంకటేశ్వర శెట్టి, ఉపాధ్యాయులు రాజేష్, వెంకటయ్య సిబ్బంది పాల్గొన్నారు.



తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమానికి కాళోజీ ప్రతిధ్వనిగా నిలిచారని నాగర్‌కర్నూల్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్ జీ అన్నారు. పద్మ విభూషణ్ ప్రజాకవి కాళోజీ నారాయణరావు 110వ జయంతి తెలంగాణ భాషా దినోత్సవవేడుకలను పురస్కరించుకుని శనివారం నాగర్‌కర్నూల్ సమీకృత కలెక్టరేట్‌లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

చంద్రబాబు అరెస్టు అక్రమం



కందనూలు : చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమమని జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల అన్నారు. శనివారం టీడీపీ శ్రేణులు ర్యాలీగా వచ్చి అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి జగన్ ప్రతిపక్షాల నేతలపై కక్ష సాధింపులకు పాల్పడే ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమన్నారు. ఎఫ్ఐఆర్‌లో చంద్రబాబు నాయుడు పేరు లేదు ఎందుకు అరెస్టు చేశారన్నారు. చంద్రబాబు అరెస్ట్ జగన్ రెడ్డి నిరంకుశ పాలన పరాకాష్ట స్కిల్ డెవలప్‌మెంట్ అక్రమ అరెస్టులకు తీరలేపిన జగన్ రెడ్డి పైశాచికానందాన్ని పొందాడదన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు నాయుడిని ఏ చట్టం ప్రకారం అరెస్ట్ చేశారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ పెద్ద కుంభకోణమని ప్రచారం తప్ప ఇందులో ఎలాంటి వాస్తవం లేదన్నారు. ఇది కావాలని రాజకీయ కక్ష్యతో చేస్తున్న కుట్ర అన్నారు. నిజంగా అవినీతి జరిగి ఉంటే ఇంతవరకు ఎందుకు చార్జ్ సీటు వెయ్యలేదు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణలో 2.13లక్షల విద్యార్థులకు శిక్షణ ఇచ్చి 72వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించారన్నారు. దీనిని కుంభకోణం అని ఏ విధంగా అంటారని ఆయన ప్రశ్నించారు. రాజకీయ కుట్రతోనే చంద్రబాబు నాయుడుని అరెస్టు చేశారని, ఇలాంటి అక్రమ అరెస్టులకు భయపడేది లేదు దీనిపై న్యాయ పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కార్యదర్శి ఎండి.జాఫర్, పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీరామ్, మండల అధ్యక్షులు రాము, మండల తెలుగు యువత అధ్యక్షులు సుల్తాన్, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి రియాజ్ పాల్గొన్నారు.



పేదింటి విద్యార్థికి చేయూత

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

నిరుపేద కుటుంబంలో పుట్టి పైచదువులు చదవాలనే ఆశయంతో సీఏ సీటు సాధించి ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థికి రెడ్డి సేవా సమితి ఆర్థిక తోడ్పాటునిచ్చింది. ఇటీవల చార్టెడ్ అకౌంటెంట్ అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి కోర్సు చదివేందుకు తగినంత ఆర్థిక స్తోమత లేకపోవడంతో గద్వాల మండలం శెట్టి ఆత్మకూర్ గ్రామానికి చెందిన నితిన్ రెడ్డి అనే విద్యార్థికి జిల్లా కేంద్రంలోని రెడ్డి సేవాసమితి కార్యాలయంలో దాత పార్చర్ల సురేందర్ రెడ్డి శనివారం రూ.50వేల చెక్కును అందజేశారు. ఇబ్బందుల్లో ఉన్న పేద విద్యార్థికి ఆర్థిక చేయూత ఇవ్వడం పట్ల నడిగడ్డరెడ్డి సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి జిల్లా అధ్యక్షులు వెంకట్రాజరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

నవతెలంగణ-ధరూర్

మండల పరిధిలోని ఉప్పేరు గ్రామంలో పోలీసులు కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. చిన్నోనిపల్లి రిజర్వాయర్ ద్వారా నష్టపోయిన రైతులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యువజన రాష్ట్ర నాయకుడు రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రంజిత్, శీను, నరసింహులు, నరేష్, నరేష్ సతీష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్



నవతెలంగాణ - అయిజ

అయిజ కాంగ్రెస్ నేతల ముందస్తు అరెస్ట్ పాలమూరుకు ఈ నెల 16న రంగారెడ్డి ప్రాజెక్ట్ ప్రారంభంకు కేసీఆర్ రాకతో కాంగ్రెస్ పిలుపుమేరకు శనివారం మాజీ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో కొల్లాపూర్‌నందు ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమం చేపట్టగా, ఈ కార్యక్రమం విజయవంతం చేసి బీఆర్ఎస్ అవినీతి చిట్టను ప్రజల ముందు ఉంచుతారనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు ఎవ్వరిని వెళ్ళనీయకుండా ముందస్తుగా ఎక్కడికక్కడ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఇందులో భాగంగా ఐజ పోలీసులు మండలంలోని కొంత మంది కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రాజెక్టు పనులు సవ్యంగా జరిగితే ప్రాజెక్టు సందర్శనకు వెళుతున్న మమ్ములను అరెస్టు చేయడం సరికాదని, వాస్తవాలను ప్రజలకు చూపెట్టకుండా ప్రజలను మభ్య పెట్టడానికే మమ్మల్ని అరెస్టు చేస్తున్నరన్నారు .ప్రజలకు వాస్తవాలు చూపించే వరకు కాంగ్రెస్ ప్రజల తరపున పోరాటం చేస్తుందని జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.మద్దిలేటి అన్నారు. అరెస్ట్ అయిన వారిలో ఆయన తోపాటు జిల్లా జనరల్ సెక్రెటరీ సాంబ శివుడు , యూత్ కాంగ్రెస్ మాజీ మండల ప్రెసిడెంట్ దేవేంద్రలు ఉన్నారు

రైతు బీమా చెక్కు అందజేత



నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు పరిధిలోని మాచర్ల గ్రామానికి చెందిన రైతు కురువ తాయప్ప మరణించారు. శనివారం కుటుంబ సభ్యులు భార్య కురువ లక్ష్మికి ప్రభుత్వం తరుపున ఆర్థిక సాయం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎంపీపీ విజయ్ చేతుల మీదుగా రైతు బీమా ద్వారా 5లక్షలు రూపాయలు చెక్కును అందజేశారు. ఆపద సమయంలో ఉన్న మమ్మల్ని ఆదుకున్నందుకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్య మంత్రి, ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధిరామప్ప, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, రమేష్ నాయుడు, మోనేష్ మారోజు, జగదీశ్వర్ రెడ్డి, రామకృష్ణ నాయుడు, నర్సింహులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలి

అలంపూర్ : అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 11 నుండి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు సీఐటీ యూ జిల్లా సహాయ కార్యదర్శి బి.నరసింహ శనివారం ఒక ప్రకటన లో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగ న్వాడీలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాల ని, గ్రాట్యూటి అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు వంటి తదితర డిమాండ్లతో చేస్తూ సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత 9 సంవత్సరాలుగా రాష్ట్రంలో 70వేల మంది ఐసీడీఎస్‌లో పని చేస్తున్నారన్నారు. వీరంతా బడుగు బలహీనవర్గాలకు చెందిన మహిళలు ఉన్నారని, దేశంలో కొన్ని రాష్ట్రాలు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, అస్సాం, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో కనీస వేతనం రూ.21వేలు, గ్రాట్యూటి, ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యం కల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాయన్నారు. గత 20రోజుల ముందు రాష్ట్ర ప్రభుత్వం వారికి కనీస వేతనం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమీషనర్‌కు వినతిపత్రం ఇచామన్నారు. రాష్ట్రమంత్రి సత్యవతి రాథోడ్ అంగన్వాడీ జేఏసీ నాయకులతో చర్చలు జరిపి ప్రధాన డిమాండ్లను నెరవేరుస్తామని 10రోజుల తర్వాత వారు చెప్పిన మాట నిలబెట్టుకో లేదని విమర్శించారు. ఈ సమ్మెలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కాళోజి నారాయణరావు స్ఫూర్తి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

ప్రజాకవి కాళోజీ నారాయణరావును స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు సేవలు అందించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం నూతన ఐడీఓసీ సమావేశము హాలులో కాళోజీ నారాయణరావు 109వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి



పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాకవి కాళోజి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం గొప్ప విశేషమన్నారు. ఆ మహానుబావుడు కలిగించిన స్ఫూర్తిని నేటి తరాలకు అందించాలని, యుద్ధం గెలవాలంటే అయుదాలే అక్కరలేదు, అక్షరాలతో గెలిచే, గెలిపించే వీరులుంటారన్నారు. తెలంగాణ యాస, తెలుగు బాషను ఊపిరిగా, తెలుగు అక్షరాన్ని ఖడ్గంగా చేసుకొని పోరాడిన తెలుగు వీరుడన్నారు. పుట్టుక నీది చావు నీది బతుకంతా దేశానిది అని నినదించిన కాళోజి జీవితం అంతా తెలంగాణ భాషా సాహితీ సేవ దిశగా సాగిందని కొనియాడారు. కాళోజీనీ స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి బీసీ సంక్షేమ అధికారి సరోజమ్మ, జిల్లా పౌర సంబంధాల అధికారి చెన్నమ్మ, కల్లెక్టరేట్ ఏఓ బద్రప్ప, శ్రీనివాసులు, నర్సిములు , శేఖర్ , రఘు, షఫీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అయిజ : మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం కళోజీ నారయణరావు జయంతి సందర్భంగా అలంపూర్ శాసన సభ్యులు డాక్టర్ వియం.అబ్రహం ప్రజా ప్రతినిధులతో కలిసి కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



రాజీమార్గంతోనే కేసుల పరిష్కారం



నవ తెలంగాణ -జోగులాంబ గద్వాల

రాజీమార్గం ద్వారా జాతీయ లోక్ అదాలతో కేసులను పరిష్కరించుకోవచ్చని జిల్లా న్యాయమూర్తి కే.కుషా అన్నారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా జిల్లా న్యాయమూర్తి కుషా హాజరయ్యారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి గంట కవితాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్ ఉద్దేశించి జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా ఇరువర్గాల వారు రాజీమార్గంతో కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రశాంతంగా బ్రతకడానికి ఇది మంచి అవకాశమని న్యాయమూర్తి తెలిపారు. అనేక సంవత్సరాలుగా కోర్టుల చుట్టూ తిరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ లోక్ అదాలత్ ఏర్పాటు చేసి ఇరువుర్గాలను రాజీ చేసి న్యాయం చేస్తుందని తెలిపారు. తాను గతంలో ఆర్మూర్లో పనిచేసిన సమయంలో ఇద్దరు డాక్టర్లను రాజీ చేయించిన సంఘటన గురించి జిల్లా న్యాయమూర్తి వివరించారు. పోలీస్ స్టేషనన్లు, కోర్టులు న్యాయానికి పెద్దపీట వేస్తున్నాయని, రాజీమార్గంతోనే అందరికీ న్యాయం జరుగుతుందని న్యాయమూర్తి తెలిపారు. అడిషనల్ జిల్లా సెషన్ జడ్జి క్రిస్టియన్ అనిరోజ్ మాట్లాడుతూ రాజీమార్గంతో అనేక కేసులు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వారి సమక్షంలో కేసులను రాజీమార్గంతో పరిష్కరించి న్యాయం చేశారు. కార్యక్రమంలో జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఉదయ్ నాయక్, ఏజీపీ కృష్ణారెడ్డి, ఏపీపీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కార్యదర్శి ఆది మల్లారెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ శ్రీనివాస్, ఎస్సైలు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే బండ్ల

- నిరుపేదల కోసం రూ.5లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం

నవ తెలంగాణ-జోగులాంబ గద్వాల

గద్వాల్ నియోజకవర్గంలో గద్వాల, గట్టు, ధరూర్, మండలాలలో వివిధ గ్రామలతో పాటు గద్వాల్ టౌన్‌లో కూడా ఆరోగ్య శ్రీ ద్వారా ఆరోగ్య భీమా పేద ప్రజాల కోసం ఆరోగ్య భీమా సౌకర్యం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ సేవలలో పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు ఆరోగ్య భీమా ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు కూడా ఇస్తారన్నారు. ఆస్పత్రికి వెళ్ళినప్పుడు ఒకరి దగ్గర చెయ్యి చాచి సహాయం అడిగే అవసరం లేకుండా ఈరోజే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గద్వాల్ ఎమ్మెల్యే చేపట్టిన అరోగ్య భీమ 5 లక్షల రూపాయలు వైద్య పరీక్షలు చేసుకోవడానికి సౌకర్యం కల్పించామన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఆరోగ్య బీమా కార్డును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయా గ్రామాలలో ప్రజా ప్రతినిధుల



సమక్షంలో గ్రామంలో ప్రజలు ఎమ్మెల్యే వాలంటీర్స్ ద్వారా ఆరోగ్య భీమ కార్డ్‌ను నమోదు చేసుకోవాలన్నారు. గ్రామాలలో ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు , ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సీఎం సహాయ నిధి గొప్ప వరం



గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం కే.టీ.దొడ్డి మండల పరిధిలోని గంగన్ పల్లి, ఇర్కిచేడు గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరమైన పేద ప్రజలు వైద్యం కోసం ఖర్చు పెట్టిన డబ్బులను సీఎం సహాయ నిధి ద్వారా 50శాతం లబ్ధిదారులకు అందజేస్తుందన్నారు. కరోనా కష్ట సమయంలో కూడా పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. ఆరోగ్య పరిస్థితి బాలేక ఆస్పత్రిలో ఖర్చు పెట్టిన వాటికి సంబంధిం చిన బిల్లులను సీఎం సహాయనిధి పంపితే సీఎం సహాయం కింద నమోదు చేసుకున్న లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కుల అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శివరాం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ భగవంతు, సింగిల్ విండో డైరెక్టర్ మోతిలాల్, నాయకులు నర్సింహులు, అమరేష్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ పాలనలోనే పట్టణాల అభివృద్ధి : ఎమ్మెల్యే అబ్రహం

నవతెలంగాణ -అయిజ

సీఎం కేసీఆర్ పాలనలోనే పట్టణాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని ఎమ్మెల్యే వీ.ఎం అబ్రహం అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెట్టాలన్నారు. అభివృద్ధి ఆగకుండా ఉండాలంటే మళ్లీ అధికార పార్టీనే ఆదరించాలని ఆయన సూచించారు. అదేవిధంగా మరోసారి అలంపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. బీఆర్ఎస్ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అయిజ పట్టణాన్ని సుందరీకరణ, అభివృద్ధి లక్ష్యంగా డ్రైనేజీ, సీసీ రోడ్ పనులు నాణ్యతతో త్వరగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఐజ పట్టణం దిన దినాభివృద్ధి చెందుతుందన్నారు. అందుకు తగిన విధంగా పట్టణాన్ని రూపందించుకోవడంలో అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ నాయకులు రాజకీయాలకు అతీతంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని 6వ వార్డులో 17లక్షల రూపాయలతో సీసీ రోడ్ నిర్మాణ పనులు, 14వ వార్డులో 65లక్షల రూపాయలతో సీసీ రోడ్, డ్రైనేజి పనులు, 18వ వార్డులో 19లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులు, 10వ వార్డ్‌లో 16లక్షల రూపాయలతో సీసీ రోడ్ నిర్మాణ పనులు 4వ వార్డ్‌లో 10లక్షల రూపాయలతో సీసీ రోడ్ నిర్మాణ పనులు, 15వ వార్డులో 10లక్షల రూపాయలతో సీసీ రోడ్ నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐజ పట్టణాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు 25కోట్ల రూపాయలు మంజూరు కాగా, సీఎం కేసీఆర్ మరింత అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయిస్తున్నారని చెప్పారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అన్ని వర్గాలకు పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ నేపథ్యంలో ఐజ సింగల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు మాట్లాడుతూ అలంపూర్ నియోజక వర్గాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వీ.ఎం.అబ్రహం చాలా అభివృద్ధి చేసారని, మరోసారి ఆయనకు అవకాశం కల్పిస్తే.. ఇంకా గొప్పగా అభివృద్ధి చేస్తారన్నారు. అనంతరం 10వ వార్డులో భూమిపూజ అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు వార్డు కౌన్సిలర్, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో వివిధ వార్డుల కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, బీఆర్ఎస్వీ అజయ్ అన్న సేవాదళం సభ్యులు పాల్గొన్నారు..



పేదల నడ్డి విరుస్తున్న పెరిగిన ధరలు

- ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద
- యువత దేశానికి దిక్సూచి
- నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలి
- మానవ వనరుల అభివృద్ధి సూచికలో మనదేశం 107వ స్థానం



నవ తెలంగాణ -జోగులాంబ గద్వాల

పెరిగిన ధరలు సామాన్యుల నడ్డి విరుస్తున్నాయని ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద అన్నారు. గద్వాల సీఐటీయూ కార్యాలయంలో అఖిల భారత ప్రజా తంత్రం మహిళా సంఘం(ఐద్వా) సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నర్మద మాట్లాడుతూ పేదలు, సామాన్య మధ్యతరగతి ప్రజలు దుర్భర పరిస్థితి ఎదుర్కొంటున్నారాన్నారు. ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తూ కార్పొరేట్లకు లాభాలు కట్టబెడుతున్నారని, పన్నుల భారాన్ని పేదలపై పెద్ద ఎత్తున పెంచారని, పరోక్ష పన్నులు, జీఎస్టీ నిత్యవసర సరుకులపై సెస్సులు వేస్తున్నారన్నారు. పరోక్ష పన్నులు 39శాతం నుండి 42.74శాతానికి పెంచారు. ధనికులపై వేసే ప్రత్యక్ష పన్నులు మాత్రం ఇతర దేశాల్లో 35శాతం ఉండగా మనదేశంలో 25శాతం నుంచి 28శాతం మాత్రమే విధిస్తున్నారు. ఇది ప్రత్యక్షంగా కార్పోరేట్లకు లాభాలు కట్టబెట్టడమే అని మనదేశంలో యువత 65శాతం వరకు ఉన్నారు. వీరిలో గణనీయమైన సంఖ్యలో ఉపాధి ఉద్యోగం కరువై నిరుద్యోగులుగా తిరుగుతున్నారన్నారు. డిగ్రీలు, పీజీలు చదివిన వారు కూడా కూలి పనులకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత దేశానికి దిక్సూచి అన్ని ప్రగల్బాలు పలుకుతూ కేంద్ర ప్రభుత్వం యువతను నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రజలు కొనుగోలు శక్తి దెబ్బ తినే విధంగా ఉపాధి ఆదాయం తగ్గిందన్నారు. కరోనా తర్వాత నేటికి తిరిగి ఉపాధి అవకాశాలు మెరుగు పడలేదన్నారు. 57శాతం మహిళలు, 67శాతం పిల్లలు రక్తహీనతతో బాధపడుతున్నారని మానవ వనరుల అభివృద్ధి సూచిక పేర్కొందని తెలిపారు. పేదరికంలో ప్రపంచంలో 121 దేశాలలో మన దేశంలో 107వ ర్యాంకులో ఉన్నది 2016 నుండి మన దేశ ర్యాంకు పడిపోతుందన్నారు. ఇప్పటికి 19శాతం గ్రామాలలో మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేవన్నారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశంలో ఉందని, ఉద్యోగం లేక నిరుద్యోగులు ఉపాధి కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఉపాధి హామీ కేటాయింపులు కుదించడంతో కూలీల బ్రతుకులు ఆగమై దేశంలో నిత్యం మహిళలపై దాడులు జరుగుతున్నాయన్నారు. వాటిని అరికట్టడంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పూర్తిగా వైపల్యమయ్యాయన్నారు. కుల, మత ఘర్షణలు తాండవిస్తున్నాయని, ప్రజా వ్యతిరేక విధానాలను హక్కులను హరిస్తు కేంద్ర ప్రభుత్వం పెత్తనం చేస్తుందన్నారు. మార్కెటింగ్ వ్యవస్థను పటిష్టపరిచి బ్లాక్ మార్కెట్లను అరికట్టాలన్నారు. పేదలపై వేసిన పన్నుల భారాన్ని పూర్తిగా తగ్గించి, కార్పొరేట్ సంస్థలపై ఆదాయపన్ను 50శాతం పెంచాలన్నారు. ఉపాధి హామీ పనులను కేటాయింపులకు మూడు రెట్లు పెంచాలన్నారు. విద్య, వైద్య సౌకర్యాలు ఉచితంగా కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. కొత్త రేషన్ కార్డులకు అవకాశం కల్పించి, గృహలక్ష్మి పథకాని అందరికి వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం నాగలక్ష్మి, శారదా, లక్ష్మీదేవి, భారతి, రేవతి పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల నిరసన..



నవ తెలంగాణ-జోగులాంబ గద్వాల

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ గద్వాల జిల్లా కేంద్రంలో టీడీపీ నాయకులు నిరసన చేపట్టారు. అనంతరం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గంజిపేట రాములు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును అర్ధరాత్రి అక్రమ అరెస్ట్ చేయడం సమంజసం కాదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ టీడీపి నాయకులు ఎండి.ఇస్మాయిల్, చేనుగొనిపల్లి వెంకటన్న, గద్వాల మండల ప్రెసిడెంట్ మాల్దకల్ మండల అధ్యక్షులు బంగీ గోవింద్, దరుర్ మండల అధ్యక్షులు గోపాల్, జమ్మన్న, కేటి దొడ్డి మండల అధ్యక్షులు పుల్లయ్య గౌడ్, లక్ష్మణ, రమేష్, వెంకట్, రామకృష్ణ, కేశవ్, అశ్లం, అంజు, ఎమ్మునొన్నిపల్ రెడ్డి పాల్గొన్నారు.

అయిజ : మండల కేంద్రంలో శనివారం అంబేద్కర్ విగ్రహం దగ్గర టీడీపీ నాయకులు సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు అరెస్టు చేసినందుకు నిరసన తెలిపారు. తప్పుడు ఆరోపణలతో చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయడం తగదన్నారు. వాస్తవాలు త్వరలో తెలుస్తాయని జనాదరణ పెరుగుతున్న చంద్రబాబునాయుడుని చూసి ఓర్వలేక ఉద్దేశపూర్వకంగానే జగన్ అరెస్టు చేయించాడని సుధాకర్ గౌడ్ అన్నారు. జగన్‌కు ప్రజలే బుద్ధి చెప్పే సమయం దగ్గర పడిందని చారిత్రకమైన అమరావతిని రాజధాని చేసినందువల్ల జగన్ అది సహించలేక రాష్ట్రవ్యాప్తంగా మూడు రాజ్యాలు ఏర్పాటు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడన్నారు. ఆంధ్ర ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో జగన్ నామరూపాలు లేకుండా పోతాడన్నారు. 45 సంవత్సరాల రాజకీయ జీవితంలో మచ్చలేని వ్యక్తిగా వెలిశాడని, ఎఫ్ఐఆర్ కాపీలో కనీసం చంద్రబాబు నాయుడు పేరు కూడా లేకపోవడం దాన్ని సాకుగా చూపి చంద్రబాబుని అరెస్ట్ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 32 కేసులు ప్రథమ ముద్దాయిగా ఉన్న వ్యక్తి సీఎంగా చేయడం ఏ కేసులో లేనటువంటి చంద్రబాబును అరెస్ట్ చేయడం తగదని సుధాకర్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో ఈరన్న గౌడ్, భీమన్న, రామకృష్ణ గౌడ్, నాగన్న, శ్రీనివాసులు పాల్గొన్నారు.





అంత్య క్రియలకు ఆర్థిక సహాయం

నర్వ : నర్వ మండల కేంద్రానికి చెందిన కొండా లక్ష్మయ్య గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న నర్వ పి ఎ సి ఎస్ మాజీ చైర్మెన్ బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ అంత్యక్రి యలు నిమిత్తం శనివారం 10వేల రూపాయల ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందించారు.లక్ష్మయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య కుటుంబ సభ్యులు బంధువులు శ్రీనివాసులు, వీరబాబు, నరేష్, పి వెంకటేష్ తదితరులున్నారు.

పోషకాహారం పై అవగాహన

నవతెలంగాణ- ఊట్కూర్

మండల పరిధిలోని ఎర్గట్ పల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో శనివారం పోషణ మాసంలో భాగంగా పోషకాహారం పై అంగన్వాడీ టీచర్ సావిత్రి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు కిషోర్ బాలికలు తీసుకునే పౌష్టికాహారం గురించి వివరించారు పౌష్టికాహారం తీసుకుంటే కలిగే లాభాల గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు



కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టులు



నవ తెలంగాణ- నర్వ

ఈ నెల 16వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభోత్సవము చేయనున్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును సందర్శించేందుకు వెళుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను శనివారం పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.నర్వ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నయ్య తో పాటు ఇతర ముఖ్య నాయకులను హౌజ్ అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రాజెక్టు పనుల సందర్శనకు వెళుతున్న మమ్ములను అరెస్టు చేయడం సరికాదని ఆవేదన వ్యక్తంచేశారు.అరెస్టు అయిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కృష్ణ రెడీ, ఎంపిటిసి నీరజ్,మండల ఉపాధ్యక్షులు శరణప్ప,వివేకవర్ధన్ రెడ్డి,లంకాల మహేష్,టౌన్ అధ్యక్షులు వావిళ్ల వెంకటేశ్వర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు సంజీవరెడ్డి,టౌన్ ప్రధాన కార్యదర్శి అయ్యప్ప రెడ్డి,జి కొండన్న,బోయ మూర్తి,డీజే చెన్నప్ప ,రాజు ,వెంకటన్న ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా సాగునీరు రావడం అసాధ్యం.

- కాంగ్రెస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్టు

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా నారాయణపేట జిల్లాకు సాగునీరు వస్తుందని అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులకు, ప్రజలకు మోసపూరిత మాటలు చెప్పి భ్రమలు కల్పిస్తున్నారని, ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరు రావడం అసాధ్యమని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోట్ల.రవీందర్ రెడ్డి, పేటపుర కాంగ్రెస్ కౌన్సిలర్ ఎండి.సలీం విమర్శించారు. టీపీసీసీ ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును సందర్శించడానికి వెళుతుండగా కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ లు చేసి పోలిస్ స్టేషన్ కు తరలించారు. కోట్ల రవీందర్ రెడ్డి, పుర కౌన్సిలర్ ఎండి.సలీం లను నారాయణపేట టౌన్ మరియు రూరల్ పోలీసులు అరెస్టు చేసి ఆయా స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 16 వతేదీన వెట్ రన్ పేరుతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అధికారికంగా ప్రారంభిస్తున్నామని చెపుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేస్తుందన్నారు.ఎలాంటి కాలువలు నిర్మించకుండా నీరు పారించకుండానే సాగునీరు వచ్చేస్తున్నాయని బీఆర్ఎస్ నాయకులు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు.సాగునీరు పేరుతో కేవలం ఓట్లు దండుకోవడానికి జిమ్మిక్కులు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రాజెక్టును సందర్శించడానికి వెళ్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గగాం అడ్డుకొని పోలీసులతో అక్రమ అరెస్ట్ లు చేయిస్తుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేవలం కాంగ్రెస్ పార్టీకి లభిస్తున్నా ఆదరణ ను చూసి ఓర్వలేకనే ప్రజల దృష్టిని మళ్లించాడనికే ప్రాజెక్టును పూర్తి చేయకుండానే వెట్ రన్ కార్యక్రమం చేపడుతున్నరని ఆరోపించారు.

దళిత బంధు డేటా కలెక్షన్



నవ తెలంగాణ ఊట్కూర్

మండల కేంద్రమైన ఉట్కూర్లో పంచాయత్ కార్యదర్శి ఆధ్వర్యంలో దళిత బంధు డేటా కలెక్షన్ ఇంటింటికి వెళ్లి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధార్ కార్డు రేషన్ కార్డు భూమి పాసుపుస్తకం తదితర వివరాలను నమోదు చేయడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి సుమ రెడ్డి అన్నారు కార్యక్రమంలో గ్రామపంచాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఐదో రోజుకు చేరిన సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం రిలే నిరాహార దీక్షలు.

- సమగ్ర శిక్షల దీక్షకు ఉపాధ్యాయ సంఘాల మద్దతు

నవతెలంగాణ-నారాయణపేట టౌన్

పనిచేస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని గత జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మున్సిపల్ పార్కు ముందు గత 5 రోజుల నుండి సమగ్ర శిక్ష ఉద్యోగుల కాంటాక్ట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షలు శనివారానికి 5వ రోజుకు చేరుకున్నాయి. శనివారం మహిళ ఉద్యోగులు బతుకమ్మ ను పేర్చి దీక్ష శిబిరం దగ్గర బతుకమ్మ ఆడారు. అమ్మ బతుకమ్మ నువ్వు అయిన మా సమస్యలు తీర్చు తల్లి అని వేడుకున్నారు. దీక్ష శిబిరానికి తపస్ జిల్లా అధ్యక్షులు శేర్ కృష్ణారెడ్డి, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు రఘుపాల్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సలీం కౌన్సిలర్,యువజన సంఘం అధ్యక్షులు రవీందర్ రెడ్డి లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ఉద్యోగి తో పాటు కేజీబీవీ లో పనిచేసేవారు రాత్రి సమయంలో కూడా విధులు నిర్వహిస్తున్నారని, అటువంటి వారిని రెగ్యులర్ చేయాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం అని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అందరికీ మినిమం టైం స్కేల్ చెల్లించాలని, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు అంటూ ఫుల్ టైం వర్క్ చేస్తున్న ఇన్స్ట్రక్టర్ ల పేరు ఒకేషనల్ టీచర్లు గా మార్చి వారికి 12 నెలల జీతంతో పాటు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని, రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షలో పనిచేస్తున్న 22 వేల మంది ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని వారుకోరారు. ఈ కార్యక్రమంలోసమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి అల్తాఫ్ హుస్సేన్,రాజశేఖర్ గౌడ్, రాజు, మహిపల్, సరస్వతి, వెంకట్రాములు, అరుణ,రాంనాథ్ కేజీబీవీ ఉద్యోగులు, సిఆర్పి లు, ఎంఎస్ కోఆర్డినేటర్లు, మెసెంజర్లు,పిటిఐ లు సమగ్ర శిక్ష ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



ఓటర్ జాబితాలో సవరణలు వేగవంతం చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ -నారాయణపేట టౌన్

ఓటరు జాబితా సవరణలో వచ్చిన అబ్యాగుల తరాలును వెంటనే పరిష్కారించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష అధికారులకు ఆదేశించారు.ఏఈఆర్ఓ లాగిన్ లో ఉన్న వాటిని క్లియర్ చేయాలని బిఎల్ఓ లు సేకరించిన ఫారం 6, 7, 8 లను యాప్ లో అప్లోడ్ చేసి వాటిని సరి చూసి ఏఈఆర్ఓ లాగిన్ లో ఉన్న వాటిని వెంటనే క్లియర్ చేయాలని శనివారం జిల్లా కేంద్రం లోని అర్డిఒ కార్యాలయంలో తహసిల్దార్ల కు



ఆదేశించారు. ఇంటింటి సర్వే లో సేకరించిన పోలింగ్ బుత్ లలో నిర్వహించిన కొత్త ఓటర్ నమోదు కార్యక్రమంలో గత నెల మరియు ఈ నెల 2, 3 వ తేది లలో స్పెషల్ కంపైన్ డే సందర్భంగా సేకరించిన ఓటర్ల ఫార్మ్ లను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు.ఆన్లైన్లో ఎన్ని చేశారు ఇంకా ఎన్ని ఉన్నాయి వాటి ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు సేకరించిన వాటినే రెండు రోజులలో ఈఆర్వో కు పంపలన్ని ఆదేశించారు. కలెక్టర్ తో పాటు తహసిల్దార్ రాణాప్రతాప్ సింగ్ తదితర అధికారులు తదితరులు ఉన్నారు.

రోడ్డు వెడల్పు పనుల్లో వేగం పెంచాలి

- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

నవ తెలంగాణ- కోస్గి...

మున్సిపాలిటీ కేంద్రంలో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులు వేగంగా చేపట్టాలని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలో సందర్శించారు సయ్యద్ పహాడ్ నుండి పంచాక్షరి ఫంక్షన్ హాల్ వరకు జరుగుతున్న రోడ్డు పనులు, డ్రైనేజీ వ్యవస్థ, మిషన్ భగీరథ, త్వరగా పూర్తిచేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించారు. వచ్చే నెలలో ఆసుపత్రిని ప్రారంభించనున్నామని గడువులోగా మిగతా పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలోని రోగులకు సకాలంలో సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం గ్రామ శివారులోని పాతర్లగడ్డ ఆంజనేయస్వామి జాతర ఉత్సవాల్లో పాల్గొని స్వామివారిని సందర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ మేకల శిరీష రాజేష్, నారాయణపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామకృష్ణ, రాష్ట్ర ఈ జి ఎస్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ భీమ్ రెడ్డి, కౌన్సిలర్లు





బాలేష్, మాస్టర్ శ్రీనివాస్, రాసనం బాలరాజ్, జనార్ధన్, మున్సిపాలిటీ అధ్యక్షులు మేకల రాజేష్, వాయిస్ ఎంపీపీ సాయిలు, వెంకట్ నర్సింహులు, కోడి గంటి హరి, ఓం ప్రకాష్, హనుమంతు ఇతరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నవతెలంగాణ -మగనూర్



మాగనూరు మండల కేంద్రంలో 167 వ అంతరాష్ట్ర రహదారిపై లారీ కిందపడి కురువ లలితమ్మ 35. మృతి చెందినట్లు మాగనూరు ఎస్సై కే మల్లేష్ శనివారం తెలిపారు. పోలీసు వివరాల ప్రకారము కర్ణాటక లోని రైచూర్ జిల్లా గద్వాల్ రోడ్డు మద్దిపేట వీధికి చెందిన కురువ శ్రీశైలం భార్య లలితమ్మ ఇద్దరు కూతుళ్ళతో మోటార్ సైకిల్%ఖా36 జుజీ%0834 నంబర్ గల వాహనంపై రైచూర్ నుంచి మక్తల్ వైపు వెళుతుండగా మాగనూరు బస్టాండ్ వద్ద మోటార్ పై సైకిల్ పై వెళుతున్న వారిని లారీ నంబర్ 4079. అనే లారీ వెనుక నుంచి వచ్చి ఢీకొనగా సైకిల్ మోటార్ పై వెళుతున్న కురువ లలితమ్మ లారీ కిందపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. లలితమ్మ భర్త కురువ శ్రీశైలం 40కి కుడికాలు కుడి చేతికి గాయాలయ్యాయి ,అదే విధముగా పెద్ద కూతురు ఝాన్సీ కి కుడి మోకాళ్ళకు గాయాలైనట్లు వారు తెలిపారు. లారీ డ్రైవర్ చాకలి లక్ష్మయ్య 55. పై కేసు నమోదు చేసి శవాన్ని పంచనామ నిర్వహించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు...

బాలికలకు సైకిళ్ల పంపిణీ

నవతెలంగాణ -మగనూర్

మాగనూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని చదువుకోడానికి వర్క్యూర్ గ్రామం నుండి వచ్చే కాలినడకన వచ్చే పదవ తరగతి బాలికలకు మక్తల్ బిఆర్ఎస్ పార్టీ నేత విజెఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి వారు వర్క్యూర్ గ్రామానికి వెళ్లి ఉచితంగా సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం విద్యాభివృద్ధి కొరకు పాటుపడతానని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులు చక్కగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. విజెఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు మీకు అండగా ఉంటుందన్నారు. అనంతరం ఉపాధ్యాయ



బృందం వర్కటం జగన్నాథ్ రెడ్డి వారిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కృష్ణయ్య, వార్డ్ సభ్యులు నర్సింహా, రాము, కిష్టారెడ్డి,గ్రామ ప్రజలు వాబయ్య, నాగప్ప, తిమ్మయ్య, తాయప్ప,నర్సిములు, రవి, అంజప్ప. విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు అరెస్టు అప్రజాస్వామికం



నవతెలంగాణ -నారాయణపేట టౌన్

ఆంధ్ర ప్రదేశ్ లో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరేష్టుకు నిరసనగా శనివారం జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తా లోతెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ కి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక జగన్ మోహన్ రెడ్డి జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరేష్టుచేయడం పిరికి తననికి నిదర్శనం అని అన్నారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలు జగన్మోహన్ రెడ్డికి తప్పక గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు నియోజకవర్గ ఉపాధ్యక్షులు రాములు యాదవ్, వినయ్ మిత్ర యాదవ్, గంటనోల గోపాల్ యాదవ్, ఓం ప్రకాష్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి మాజీ మండల తిమ్మారెడ్డి, విరన్న గౌడ్,రాఘవరావు చౌదరి, యబన్న చౌదరి, కావాలి భీమన్న ముదిరాజ్, పెంటప్పయాదవ్, శివకుమార్, గోపాల్ రెడ్డి, బన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాళోజి జయంతి తెలుగు భాషా దినోత్సవం

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి, తెలంగాణ భాషా దినోత్సవ కార్యక్రమం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపాస్) నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంఆర్సి కార్యాలయం ముందు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర నాయకులు గుంపు బాల్ రాజ్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేర్ కృష్ణారెడ్డి, నరసింహ కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు



అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాగిపోవుటే బ్రతుకు - ఆగిపోవుట చావు అని గర్జించి తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తిన ఎగసిపడేలా చేసిన వారిలో అత్యంత కీలక పాత్ర కాళోజీ నారాయణరావు పోషించారని కొనియాడారు.వారి ఆశయ సాధన కోసం తెలంగాణ వాదులంతా కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు కిషోర్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్,లక్ష్మణ్విశ్వనాథరెడ్డి, తిరుపతి నాయక్, శ్రీనాథ్, రమేష్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్షన్లు.. మారుతున్న సమీకరణాలు..



నవ తెలంగాణ -రేవల్లి

రేవల్లి మండల కేంద్రంలో గత కొద్ది రోజుల రాజకీయంగా పెను మార్పులు చోటు చేసుకుంటున్నట్లుగా సమాచారం తెలియ వస్తుంది. దీనికి నిదర్శనం ఒక పార్టీ నుండి ఇంకొక పార్టీకి, ఇంకొక పార్టీ నుంచి మరొక పార్టీకి కార్యకర్తలు వలస వెళ్లడం అనేది నిదర్శనంగా చూపవచ్చు. నిన్నటికి నిన్న కొందరు కార్యకర్తలు ఒక పార్టీ నుంచి మరొక పార్టీకి (30) మంది దాకా వెళితే, మరొక పార్టీ నుంచి ఇంకొక పార్టీకి ఇంకో (30) మంది కార్యకర్తలు వెళ్లడం జరిగింది. దీనికి

- అభివృద్ధి పనుల విషయంలో అవకతవకలు : ప్రజలు
- అసెంబ్లీ ఎన్నికలలో నువ్వా నేనా..
- రాజకీయంగా పెను మార్పులు ?
- రేవెల్లి మండలంలో పార్టీ నాయకుల పర్యటక సందడీ

సంబంధించిన రుజువులు కూడా మనం పత్రికాపరంగా మరియు రేవెల్లి మండలంలో స్థానికంగా జరిగిన సంభాషణలు, సమూహ విశ్లేషణలను చూస్తే, వింటే అర్థమవుతుంది. తాము చేసిన అభివృద్ధిని చూపిస్తూ ముందుకు వెళుతున్నటువంటి బీఆర్ఎస్ పార్టీ ఒకపక్క, అదే విధంగా ప్రతిపక్షంగా ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ మరొక ప్రక్క, ఎత్తులకు పై ఎత్తులను వేస్తూ ముందుకు సాగుతున్నాయి. బీఆర్ ఎస్ పార్టీ తమ చేస్తున్న అభివృద్ధిని చూపిస్తూ ప్రజలకు విన్నవిస్తూ ఉంటే, అదే కాంగ్రెస్ పార్టీ వారు, బిఆర్ఎస్ పార్టీ చేయనటువంటి కార్యక్రమాలు గాలికి వదిలేసినటువంటి పనులను చూపిస్తూ, వారు చేసినాము అని అభివృద్ధి చెప్పుకుంటున్నటువంటి పనుల విషయంలో ఉన్న అవకతవకలను ప్రజలకు వివరిస్తూ, వారి వారి పార్టీల బలాబలాలను పెంచుకోవడంలో నిమగ్నమై ఉన్నాయి. ఇందులో ఎంతమంది ఏ పార్టీ నుంచి ఏ పార్టీకి వెళ్లారో ఎవరికి అర్థం కాని విషయంగా ఉంది. ఇదే విధంగా కొనసాగితే ఎవరికి ఏ విధంగా ఎంతవరకు మెజార్టీ ఉంటుందో రేవల్లి మండలంలో చెప్పే పరిస్థితి ప్రస్తుతం అయితే లేదు. అందరూ కూడా తమకు తామే అని చెప్పుకుంటున్నప్పటికీ కూడా ప్రతి పార్టీలోనూ వ్యతిరేకత ఉంది అనేది నిజం. అది ఇప్పుడు బయటపడకపోయినా కూడా రాను రాను రోజుల్లో తప్పకుండా



పడుతుంది అని విశ్వాసనీయ సమాచారం. ఒక పార్టీలో ఉన్నవాళ్లు ఆ పార్టీలో ఆ పార్టీపై వ్యతిరేకత ఉండి ఇంకొక పార్టీకి వెళుతున్నారు అనేది జగమెరిగిన సత్యం. ఈ విధంగా పోతే చివరికి రానున్న అసెంబ్లీ ఎన్నికలలో నువ్వా నేనా అనే విధానంలో ఎలక్షన్స్ జరగడం ఖాయం. ఇక మీదట ఏ విధంగా ఎలాంటి సమీకరణాలు చోటు చేసుకుంటాయో, ఇప్పటివరకు జరిగిన విధంగా ఉంటాయా లేక ఏమైనా బుజ్జగింపులు జరిగి ఆగిపోతాయా వేచి చూడాలి. ఈ విషయాలన్నీ తెలిసింది నవతెలంగాణ పత్రిక చేపట్టిన సర్వే 83/100 ఆధారంగా మాత్రమే . కాలమే దీనికి సమాధానం చెబుతుంది.

చేపల మార్కెట్లో మోసం ?

- బాలానగర్ చేపల మార్కెట్లో భారీ మోసం
- అడ్రస్ లేని తూనికల కొలతల అధికారులు
- నకిలీ బాట్లతో తూకం
- పట్టించుకొని పాలకులు

నవ తెలంగాణ- బాలానగర్.

బాలానగర్ వారాంతపు సంతకు మహబూబ్నగర్, గద్వాల, కొత్తకోట,. పెబ్బేర్ వలు ప్రాంతాల నుండి చేపల విక్రయదారులు చేపలను తెచ్చి ప్రజలకు విక్రయిస్తుంటారు. కిలో చేపలు తీసుకుంటే బయట తూకం చేస్తే 75 గ్రాములు మాత్రమే ఉంటుందని వినియోగదారులు తెలిపారు. గతంలో తూనికల కొలతల అధికారులు బాట్లను తనిఖీ చేయగా బయటపడింది ఎల్క్ట్రానిక్ కాంట బదులు



చేతికాంతతో చేపలను విక్రయిస్తుంటారు. దీంతో వినియోగదారులు భారీగా మోసపోతున్నారు..

బాలానగర్ మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం జరిగే వారాంతపు సంతలో చేపల మార్కెట్లో భారీ మోసం కొనసాగుతుంది. అస్లీబాటు నకిలీ బాట్లతో తూకం వేసి ప్రజలను మోసం చేస్తున్న చేపల విక్రియదారులు.

అడ్రస్ లేని తూనికల కొలతల అధికారులు.

పేరుకు మాత్రమే తూనికల కొలతల అధికారులు జిల్లా కేంద్రంలోని ఉంటారు ఏనాడు సంతలో గానీ వ్యాపార సంస్థల్లో గాని తనిఖీ చేయక పోవడంతో వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా తూనికల కొలతల అధికారులు తనిఖీలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వినియోగదారులు తెలిపారు ఈ మోసాలను అరికట్టాలంటే అప్పుడప్పుడు తూనికల కొలతల అధికారులు సంతలో వ్యాపార సంస్థల్లో తనిఖీలు చేయాలని వినియోగదారులు కోరారు.